డింబఃన్—(పు) ౧ భయధ్వనౌ=భయంకర ఘూషము, ౨ అండే = గ్రుడ్డు, 3 పుప్పుస = ఎడమప్రక్క-నుండుమలాశయము, ౪ ప్లీహ=ఎడమప్రక్క-నుండి మాంసవిశేషము, ౫ విప్లవే=దేశోపద్రవము.

దర్వీఃన్—(న) ౧ ఖంజికాయాం = గరిటె, ౨ ఉరగస్యఫణాయాం=పాముపడగ.

పూర్వఃన్—(త్రి) ౧ పూర్వే=గడచినకాలము, ౨ పూర్వజేషు = పూర్వులు, 3

స్త్రీషు,

ప్రాక్ =తూర్పుదిక్కు, ర ఆద్యయోఃశ =మొదటిది.

లంబా పద్మాలయాగౌర్యోస్త్రి క్తతుంబ్యామపి స్త్రియాం.

లంబా—(సీ) ౧ పద్మాలయా=లక్ష్మీదేవి, ౨ గౌర్యోఃశ = పార్వతీదేవి, 3 తిక్త తుంబ్యాం=చేదుసొరచెట్టు.

బింబస్తు ప్రతిబింబే స్యాన్నండలే పున్నపుంసకమ్, బింబికాయాఃఫలే క్ష్మీబం కృకలాసే పునఃపుమాన్. ౭

బింబఃశ—(పు) ౧ ప్రతిబింబే = ప్రతిబింబము, ౨ మణ్డలే=సూర్యాదిమణ్డలము, (ష్న) 3 బింబికాయాఃఫలే = దొండపండు,(న) ౪ కృకలాసే=తొండ.(పు).

శంబస్యాస్త్ర మ్ముసలాగ్రస్థలోహమండలకే పవా, శుభాన్వితే త్రిషు

శంబఃశ—(పు) ౧ ముసలాగ్రస్థలోహమణ్డలకే=రోకటిపొన్ను, ౨ పవా = వజ్రాయుధము, 3 శుభాన్వితే=శుభముతోఁగూడినది. (త్రి).

స్తంబోఽప్రకాండద్రుమగుచ్ఛయోఃశ. ౮

స్తంబఃశ—(పు) ౧ అప్రకాండద్రుమ = కొమ్మలులేనివృక్షము, ౨ గుచ్ఛయోఃశ = పొద.

బ త్రికమ్.

మూఁడక్షరములుగల బకారాంత శబ్దములు.

కదంబం నికురంబే స్యాన్నీప సర్షపయోఃశ పుమాన్,

కదంబం—(న)౧నికురుంబే=సమూహము, ౨ నీప=కడిమిచెట్టు, 3 సర్షపయోఃశ= ఆవాలు. (పు).

కలంబీ శాకభేదే స్యాత్కదంబశరయోఃశ పుమాన్.౯

కలంబీ—(సీ) ౧ శాకభేదే=తీఁగబచ్చలి, ౨ కదంబ=కడిమిచెట్టు, 3 శరయోఃశ= బాణము (పు)

కాదంబస్కాత్పుమాన్పక్షివిశేషే సాయకేఽపి చ,

కాదంబఃశ—(పు) ౧పక్షివిశేషే=కలహంస, ౨ సాయకే=బాణము.

గజాహ్వో గజపిపలాల్యాం గజాహ్వం హస్తినాపురే. ౧౦

గజాహ్వా—(సీ) ౧ గజపిప్పల్యాం = గజపిప్పలితీఁగె,౨ హస్తినాపురే=హస్తినాపట్టణము. (న)

గంధర్వః పశుభేదే స్యాత్పుంస్కోకిలతురంగయోః, అంతరాభవసత్త్వే చ గాయనే ఖేచరేఽపి చ. ౧౧

గంధర్వః—(పు) ౧ పశుభేదే = శరభమృగము, ౨ పుంస్కోకిల=మగకోకిల, 3 తురంగయోః=గుఱ్ఱము, ౪ అంతరాభవసత్త్వే = అంతరపిశాచము, ౫ గాయనే=గాయకుఁడు, ౬ ఖేచరే = గంధర్వుఁడు.

గోడుంబఃశీర్ణవృంతేచ గవాదన్యాం తు యోషితి,

గోడుంబః—(పు) ౧ శీర్ణవృంతే=బుడమ చెట్టు, ౨ గవాదన్యాం = పెద్దపాపర చెట్టు. (సీ)

ద్విజిహ్వస్తు ఖలే సర్పే

ద్విజిహ్వః—(పు) ౧ ఖలే = కొండెము చెప్పువాఁడు, ౨ సర్పే=పాము.

నితంబఃస్కంధరోధసోఃస్త్రియాఃపశ్చాత్కటావద్రేః కటకే కటిమాత్రకే,

నితంబః—(పు) ౧ స్కంధ=భుజాగ్రము, ౨ రోధసోఃఒడ్డు, 3 స్త్రియాఃపశ్చాత్కటౌ = స్త్రీలమొలవెనుకభాగము, (పిఱుఁదు), ౪ అద్రేఃకటకే = కొండ నడిమిభాగము, ౫ కటిమాత్రకే = మొల.

ప్రలంబో దైత్యభేదే స్యాత్తత్రపుష్పేఽపి పయోధరే. ౧౩. లతాంకురేఽపి శాఖాయాంహారభేదే ప్రలంబనే,

ప్రలంబఃపుంసి—(పు) ౧ దైత్యభేదే=ప్రలంబాసురుఁడు, ౨ త్రపుష్పే = తగరము, 3 పయోధరే= స్తనము, ౪ లతాంకురే= తాటిమొలక, (సీ) ౫ శాఖాయాం = కొమ్మ, ౬ హారభేదే = హారవిశేషము ౭ ప్రలంబనే=వ్రేలాడుట.

భూజంబూరపి గోధూమే వికంకతఫలే స్త్రియాం ౧౪

భూజంబూఃస్త్రీ—(పు) ౧ గోధూమే=గోధుమచెట్టు,వికంకతఫలే=పుల్ల వెలగపండు.

హారంబో విఘ్నరాజే స్యాన్మహిమే శౌర్యగర్వితే,

హారంబఃపుంసి—(పు) ౧ విఘ్నరాజే=విఘ్నేశ్వరుఁడు, ౨ మహిమే=దున్నపోతు, 3 శౌర్యగర్వితే=శౌర్యముచేగర్వము నొందినవాఁడు.

బ చతుష్కం.

రాజజంబూస్తు జంబూభి
ల్పిండఖర్జూరయోః స్త్రియామ్. ౧౫

లలజిహ్వోఽన్యవద్ధింస్రే క్రమేలకశునోః పుమాన్,

శతపర్వా చ దూర్వాయాం వచాభార్గవయోషితోః.

బ పంచకం.

ధూలీకదంబో నీపే స్యాత్తి
నిశే వరుణద్రుమే,

శృగాల జంబూర్గోడుంబే త
థా ఘూంటాఫలే స్త్రియామ్. ౧౭

ఇతి బాంతవర్గః.

భైకమ్.

భం నక్షత్రే గభస్తౌ స్త్రీ పుంసి స్యాద్భృగునందనే,

భూః స్థానమాత్రే కథితా ధరణ్యామపి యోషితి. ౧

నాలుగక్షరములుగల బకారాంత శబ్దములు.

రాజజంబూః—(సీ) ౧ జంబూభిత్ = రాచనేరేడుచెట్టు, ౨ పిండఖర్జూర యోః=ముద్దఖర్జూరము.

లలజిహ్వాః—(స్త్రీ) ౧ హింస్రే = ఘాతుక మైనది, ౨ క్రమేలక = ఒంటె, 3 శునోః=కుక్క. (పు).

శతపర్వా—(సీ) ౧ దూర్వాయాం=గతిక, ౨ వచా=వస. 3 భార్గవయోషితోః =శుక్రునిభార్య.

ఐదక్షరములుగల బకారాంత శబ్దములు.

ధూలీకదంబః—(పు) ౧ నీపే = కడిమి చెట్టు, ౨ తినిశే=నెమ్మిచెట్టు, 3 వరుణ ద్రుమే=ఉలిమిరిచెట్టు.

శృగాలజంబూః—(సీ) ౧ గోడుంబే = పెద్దపాపరచెట్టు, ౨ ఘంటాఫలే = పోకకాయ.

ఇది బాంతవర్గము.

ఏకాక్షర భశబ్దములు.

భం—(న) ౧ నక్షత్రే = నక్షత్రము, ౨ గభస్తౌ=కిరణము, (సీ) 3 భృగునందనే=శుక్రుడు. (పు.)

భూః—(సీ) ౧ స్థానమాత్రే=స్థానము, ౨ ధరణ్యాం=భూమి.

భ ద్వికం.

కుంభో రాశ్యంతరే హస్తి మూర్ధాంశే రాక్షసాంతరే, కామకే వారనార్యాం చ ఘుటే క్లీబం తు గుగ్గులౌ ౩ స్త్రీయాముఖాకట్ఫలయోః పృశ్నికాయాం చ పాటలౌ,

రెండక్షరములుగల భకారాంత శబ్దములు.

కుంభః—(పు) ౧ రాశ్యంతరే = కుంభరాశి, ౨ హస్తిమూర్ధాంశే = ఏనుగు కుంభస్థలము, 3 రాక్షసాంతరే = కుంభాసురుడు, ౪ వారనార్యాం కామకే=వేశ్యాలంపటుడు, ౫ ఘుటే=కుండ, ౬ గుగ్గులౌ=గుగ్గిలము, (న) ౭ ఉఖా=కుండ, ౮ కట్ఫలయోః = పినగుమ్ముడు చెట్టు, (సీ) ౯ పృశ్నికాయాం=నాఁచు, ౧౦ పాటలౌ=కలిగొట్టు చెట్టు.

గర్భో భూర్ణేఽర్భకే కుక్షౌ సంధౌ పనసకంటకే. 3

గర్భః—(పు) ౧ భూర్ణే = గర్భము, ౨ అర్భకే=శిశువు, 3 కుక్షౌ = కడుపు, ౪ సంధౌ = గర్భసంధియనునాటకాంగము, ౫ పనసకంటకే = పనసకాయ తొక్క.

జంభో దైత్యవిశేషే నా దంతే జంబీరభక్ష్యయోః,

జంభః—(పు) ౧ దైత్యవిశేషే = జంభాసురుడు, ౨ దంతే=పల్లు, 3 జంబీర=నిమ్మచెట్టు, ౪ భక్ష్యయోః=తిండి.

జృంభా వికాశజృంభణయో స్త్రీషు

జృంభా—(సీ) ౧ వికాస=వికసించుట, ౨ జృంభణయోః=ఆవలింత. (త్రి)

డింభోఽపి బాలశే బాలే. ౪

డింభః—(పు) ౧ బాలశే=మూర్ఖుడు, ౨ బాలే=బాలుడు.

దంభస్తు కైతవే కల్కే

దంభః—(పు) ౧ కైతవే = డంబము, ౨ కల్కే=తప్పు.

దృనూభిః స్త్రీ సర్పచక్రయోః,

దృనూభిః—(సీ) ౧ సర్ప=పాము, ౨ చక్రయోః=చక్రము.

నాభిర్ముఖ్యనృపే చక్రమధ్యక్షత్త్రియయోః పుమాన్. ౫. ద్వయోః ప్రాణిప్రతీకే

నాభిః—(పు) ౧ ముఖ్యనృపే=చక్రవర్తి, ౨ చక్రమధ్య=బండికన్ను, 3 క్షత్త్రియయోః=క్షత్త్రియుడు, ౪ ప్రాణిప్ర

స్యాత్ స్త్రియాం కస్తూరికామదే,

నిభస్తు కథితో వ్యాజే పుంలింగస్సదృశే త్రిషు. ౬

రంభా కదల్యప్సరసోర్నా వేణౌ వానరాంతరే,

విభుః ప్రభౌ సర్వగతే శంకర బ్రహ్మణోస్తు నా. ౭

శంభుః పుంసి మహాదేవే పరమేష్ఠిని చార్హతి,

శుభో యోగే శుభం క్షేమే వాచ్యవత్ క్షేమశాలిని. ౮

ఖసంచారిపురే

స్త్రీ తు శోభా కాంతీచ్ఛయోర్మతా,

సభా సామాజికే గోష్ఠ్యాం ద్యూతమందిరయోరపి. ౯

స్వభూర్నా బ్రహ్మణి హరౌ

స్తంభః స్తూణాజడత్వయోః,

తకే=బొడ్డు, (పున) ళి కస్తూరికామదే= కస్తూరి. (సీ)

నిభః—(పు) ౧ వ్యాజే=మిష, ౨ సదృశే =సమానము. (త్రి).

రంభా—(సీ) ౧ కదలీ = అరటిచెట్టు, ౨ అప్సరసోః = రంభయనునచ్చర, 3 వేణౌ = వెదురు, (పు) ౪ వానరాన్తరే=రంభుఁడనువానరుఁడు.

విభుః—(పు) ౧ ప్రభౌ = ప్రభువు, ౨ సర్వగతే=సర్వవ్యాపకమగునవస్తువు, 3 శంకర = శివుఁడు, ౪ బ్రహ్మణోః = బ్రహ్మ.

శంభుః—(పు) ౧ మహాదేవే=శంకరుఁడు, ౨ పరమేష్ఠిని = బ్రహ్మదేవుఁడు, 3 అర్హతి=బుద్ధదేవుఁడు.

శుభః—(పు) ౧ యోగే=శుభనామయోగము, ౨ క్షేమే=క్షేమము, 3 క్షేమశాలిని = క్షేమముగలవాఁడు. (త్రి). ౪ ఖసంచారిపురే=అమరావతి.

శోభా—(సీ) ౧ కాన్తి=కాంతి, ౨ ఇచ్ఛయోః=కోరిక.

సభా—(సీ) ౧ సామాజికే=సభికుఁడు, ౨ గోష్ఠ్యాం=సభ, 3 ద్యూత=జూదము, ౪ మందిరయోః=ఇల్లు.

స్వభూః—(పు) ౧ బ్రహ్మణి=బ్రహ్మదేవుఁడు, ౨ హరౌ=విష్ణువు.

స్తంభః—(పు) ౧ స్థూణా=స్తంభము, ౨ జడత్వయోః =మనోవయపము లుడిగియుండుట.

భ త్రికం

మూఁడక్షరములుగల భకారాంత శబ్దములు.

ఆరంభస్తు త్వరాయాం స్యా
దుద్యమే వధదర్పయోః.

ఆరంభః—(పు) ౧ త్వరాయాం=తొందర ౨ ఉద్యమే=ప్రయత్నము, 3 వధ = చంపుట, ౪ దర్పయోః=గర్వము.

ఆత్మభూర్నా విధౌ కామే౽

ఆత్మభూః—(పు) ౧ విధౌ = బ్రహ్మ, ౨ కామే=మన్మథుఁడు.

ఋషభస్త్వౌషధాంతరే,
స్వరభిద్వృషయోః కర్ణరం
ధ్రకుంభీరపుచ్ఛయోః.౧౧
ఉత్తరస్థః స్మృతః శ్రేష్ఠే
స్త్రీనరాకారయోషితి, శూ
కశింబ్యాం శిరాలాయాం
విధవాయాం క్వచిన్నతా.

ఋషభః—(పు) ౧ ఔషధాన్తరే=ఓషధి విశేషము, ౨ స్వరభిత్=సర్వవిశేషము 3 వృషయోః=ఎద్దు,౪ కర్ణరంధ్ర=చెవి తూటు, ౫ కుంభీరపుచ్ఛయోః= మొసలి తోఁక, ౬ ఉత్తరస్థః = ఉత్తరపదమైన పుడు, ౭ శ్రేష్ఠే=శ్రేష్ఠుఁడు, ౮ నరాకారయోషితి = మూచకమ్ము, (స్త్రీ). ౯ శూకశింబ్యాం = దురదగొండిచెట్టు, ౧౦ శిరాలాయాం = వృక్షవిశేషము, ౧౧ విధవాయాం=భర్తలేని స్త్రీ.

కకుభ్ స్త్రియాం ప్రవేణీ
దిక్శోభాసు చంపకస్రజి,

కకుభ్—(స్త్రీ) ౧ ప్రవేణ=అల్లినజడ, ౨ దిక్=దిక్కు, 3 శోభాసు=కాన్తి, ౪ చంపకస్రజి=సంపంగిదండ.

కకుభో రాగభేదే౽పి వీణాం
గే౽ర్జునపాదపే. ౧3

కకుభః—(పు) ౧ రాగభేదే = రాగవిశేషము, ౨ వీణాంగే = వీణకరివె, 3 అర్జునపాదపే=మద్ది చెట్టు.

కటభీ వృక్షభేదే౽పి జ్యోతిష్మత్యామపి స్త్రియాం,

కటభీ—(స్త్రీ) ౧ వృక్షభేదే = నల్లగినియ చెట్టు, ౨ జ్యోతిష్మత్యాం = మానేరు తీఁగ.

కరభో మణిబంధాదికనిష్ఠాం
తోష్ట్రశైతత్సుతే. ౧౪

కరభః—(పు) ౧ మణిబంధాదికనిష్ఠాంత= మణికట్టుమొదలుకొని చిటికెనవ్రేలు దనుకనుండు చేతివెలుపలిప్రదేశము,

కుసుంభం హేమని మహా రజనే నా కమండలౌ,

కుసుంభం—(న) ౧ హేమని = బంగారము, ౨ మహారజనే=కుసుమపువ్వు, 3 కమండలౌ=కమండలము. (పు)

గర్దభం శ్వేతకుముదే గర్దభో గంధభిద్యపి. ౧౫. రాసభే గర్దభీ క్షుద్రజంతురోగ విశేషయోః,

గర్దభం—(న) ౧ శ్వేతకుముదే = తెల్ల కలువ,(పు) ౨ గంధభిది=గంధభేదము, 3 రాసభే = గాడిదె, గర్దభీ (సీ) ౪ క్షుద్రజన్తు = నీచజంతువు, ౫ రోగ విశేషయోః=రోగభేదము.

దుర్లభస్త్రిషు దుష్ప్రాపే కచ్ఛురే

దుర్లభః—(త్రి) ౧ దుష్ప్రాపే = పొంద శక్యముకానిది, ౨ కచ్ఛురే = గజ్జిగల వాఁడు.

దుందుభిః పుమాన్. ౧౬. పరుణే దైత్యభేరోర్యశ్చస్త్రస్యా ష్టబిందుత్రికద్వయే,

దుందుభిః—(పు) ౧ పరుణే = వరుణదేవుఁడు, ౨ దైత్య = దుందుభియను రాక్షసుఁడు, 3 భేరోర్యః = భేరి, ౪ అష్టబిందుత్రికద్వయే=పాచికయందలి ఇత్తిగ. (సీ)

నికుంభః కుంభకర్ణస్య తనయే దంతికౌషధౌ. ౧౭

నికుంభః—(పు) ౧ కుంభకర్ణస్యతనయే= నికుంభుఁడను రాక్షసుఁడు, ౨ దంతికౌషధౌ=నాగదన్తిచెట్టు.

వల్లభో దయితేఽధ్యక్షే సల్లక్షణతురంగమే,

వల్లభః—(పు) ౧ దయితే = ప్రియుఁడు, ౨ అధ్యక్షే = అధికారి, 3 సల్లక్షణతురంగమే = మంచి లక్షణములుగల గుఱ్ఱము.

వర్ష్మాభ్రూస్త్రీ శోఫచఘ్న్యాం భూలతాప్లవయోఃపుమాన్.

వర్ష్మాభ్రూః—(సీ) ౧ శోఫఘ్న్యాం = గలిజేరు, ౨ భూలతా=వానపాము, (పు) 3 ప్లవయోఃకప్ప.

విష్కంభో యోగభేదే స్యా ద్విస్తార ప్రతిబంధయోః, రూపకాంగప్రభేదే చ బంధభేదే చ యోగినాం. ౧౮

విష్కంభః—(పు) ౧ యోగభేదే = విష్కంభయోగము, ౨ విస్తార = వైశాల్యము, 3 ప్రతిబంధయోః = అడ్డగింత, ౪ రూపకాంగప్రభేదే =

విష్కంభమను నాటకాంగము, ౫ యోగినాంబంధభేదే=విష్కంభ మను యోగబంధము.

విశ్రంభః కేలికలహే విశ్వాసే ప్రణయేఽపి చ,

విశ్రంభః—(పు) ౧ కేలికలహే=ప్రణయ కలహము, ౨ విశ్వాసే=పరిచయము, 3 ప్రణయే=ప్రేమ.

విష్టంభః ప్రతిబంధే స్యాత్ప్రభేదే చామయస్య చ. ౨౦

విష్టంభః—(పు) ౧ ప్రతిబంధే = అడ్డ గింత, ౨ ఆమయస్యప్రభేదే = రోగ విశేషము.

వృషభః శ్రేష్ఠవృషయోః

వృషభః—(పు) ౧ శ్రేష్ఠ=శ్రేష్ఠుఁడు, ౨ వృషయోఃఎద్దు.

వైదర్భీరీతిభిద్యపి, వైదర్భం వాక్యపక్రత్యోః

వైదర్భీ—(స్త్రీ) ౧ రీతిభిది = వైదర్భీరీతి, వైదర్భం (న) ౨ వాక్యపక్రత్యోః = వంకరమాట.

శరభస్తు పశోర్భిది. ౨౧.కరభే వానరభిది

శరభః—(పు)౧ పశోర్భిది=శరభమృగము, ౨ కరభే = ఒంటె, 3 వానరభిది = శరభుఁడను వానరుఁడు.

సనాభిర్జ్ఞాతితుల్యయోఃఽ,

సనాభిః—(పు) ౧ జ్ఞాతి = దాయాది ౨ తుల్యయోఃఽసమానుఁడు.

సురభిశ్శల్లకీమాతృభిన్తురాగోషు యోషితి. ౨౨. చంపకే చ వసంతే చ తథా జాతిఫలే పుమాన్, స్వర్ణే గంధోత్పలే క్లీబం సుగంధికాంతయోస్త్రిషు. ౨3. విఖ్యాతే సచివే ధీరే త్రైలోక్యేఽపి చ పుమానయం,

సురభిః—(స్త్రీ) ౧ శల్లకీ = అందుగుచెట్టు, ౨ మాతృభిత్=మాతృవిశేషము, 3 మురా=మురయసునోషధి, ౪ గోషు= ఆవు, ౫ చంపకే = సంపెంగచెట్టు, ౬ వసన్తే=వసంతఋతువు, ౭ జాతీఫలే= జాజికాయ, (పు) ౮ స్వర్ణే = బంగారము, ౯ గంధోత్పలే = గంధకము, (న) ౧౦ సుగంధి = మంచిగంధము కలది, ౧౧ కాన్తయోఃఽ = మనోహరమైనది, (త్రి) ౧౨ విఖ్యాతే = ప్రసిద్ధమైనది, ౧3 సచివే = మంత్రి, ౧౪

భ చతుకం.

అనుష్టుభ్ స్యాత్సరస్వత్యాం ఛందోభేదే చ యోషితి.

అవష్టంభ స్సువర్ణే చ స్తంభ ప్రారంభయోరపి,

ఖాతకుంభం సువర్ణే స్యా చ్ఛాతకుంభోఽశ్వమారకే.

ఇతి భాంతవర్గః

మైకమ్.

మో యమే సమయేఽపి స్యా ద్విష్ణే చ మధుసూదనే,మా స్త్రీ పద్మాలయాయాం స్యా త్పుంలింగశ్చంద్రశేఖరే. ం

మ ద్వికం.

ఆమో రుక్తద్భిదోః పుంసి స్యాదపక్వేఽన్యలిఙ్గకః,

ఉమాతసీహైమవతీ హరిద్రా కీర్తికాంతిషు. ం

ధీరే=పండితుఁడు, ం॥ చైత్రే=చైత్ర మాసము.

నాలుగక్షరములుగల భకారాంత శబ్దములు.

అనుష్టుభ్—(సీ) ం సరస్వత్యాం = సరస్వతీదేవి, ం ఛందోభేదే = అనుష్టుప్ ఛందము.

అవష్టంభః—(పు) ం సువర్ణే = బంగారము, ం స్తంభ = కదలకయుండుట, 3 ప్రారంభయోఃఽ=ప్రారంభము.

ఖాతకుంభం—(న) ం సువర్ణే = బంగారము, (పు) ం అశ్వమారకే=గన్నేరు చెట్టు.

ఇది భాంతవర్గము.

ఏకాక్షర మశబ్దములు.

మః—(పు) ం యమే = యముఁడు, ం సమయే=సమయము, 3 విష్ణే=విష్ణువు, ర మధుసూదనే=విష్ణువు,(సీ) ం॥ పద్మాలయాయాం=లక్ష్మీదేవి, ఓ చంద్రశేఖరే =శంకరుఁడు. (పు)

రెండక్షరములుగల మకారాంత శబ్దములు.

ఆమః—(పు) ం రుక్ = రోగము, ం తద్భిదోః=రోగవిశేషము, 3 అపక్వే= పక్వముగానిది. (త్రి)

ఉమా— (సీ) ం అతసీ = నల్లయగిసె చెట్టు, ం హైమవతీ = పార్వతీదేవి,

3 హరిద్రా=పసుపు, ర కీర్తి=పొగడ్త, ళ కాంతిషు=ప్రకాశము.

ఊర్మిఃస్త్రీపుంసయోర్వీచ్యాం ప్రకాశే వేగభంగయోఃి, వస్త్రసంకోచరేఖాయాం వేదనాపీడయోరపి. 3

ఊర్మిః—(ప్ర) ఁ వీచ్యాం = కెరటము, ం ప్రకాశే=ప్రకాశము, 3 వేగ = తొందర, ర భంగయోఃి = పెద్దయల, ళ వస్త్రసంకోచరేఖాయాం = బట్ట ముడతలు, ఱ వేదనా = దుఃఖము, ం పీడయోఃి=బాధ.

క్రమశ్చానుక్రమే శక్తౌ కల్పే చాక్రమణేఽపి చ,

క్రమఃి—(పు) ఁ అనుక్రమే = సొరిది, ం శక్తౌ = సామర్థ్యము, 3 కల్పే = వేదాభ్యాసక్రమము, ర ఆక్రమణే= అడుగిడుట.

ఊమాభూమౌ తితిఉయాం స్త్రియాం యుక్తే నపుంసకం. ర. వాచ్యవచ్చుక్తహితయోఃి

ఊమా—(సీ) ఁ భూమౌ = భూమి, ం తితిఉయాం = ఓర్పు, 3 యుక్తే = ఉచితము, (న) ర శక్త = సమర్థుడు, ళ హితయోఃి=హితమయినది. (త్రి)

కామఃి స్మరేచ్ఛయోఃి పుమాన్, రేతస్యపి నికామే చ కామ్యేఽపి స్యాన్నపుంసకం. ళ

కామఃి—(పు) ఁ స్మర = మన్మథుఁడు, ం ఇచ్ఛయోఃి = కోరిక, 3 రేతసి = రేతస్సు, (న) ర నికామే = యథేచ్ఛము, ళ కామ్యే=కోరఁబడినది.

కామిర్నా కాముకే రత్యాం స్త్రీ

కామిఃి—(పు) ఁ కాముకే=కామముగల వాఁడు, ం రత్యాం=రతీదేవి. (సీ)

కిమ్ ఆక్షేపవితర్కయోఃి, నిందాయాం చ పరిప్రశ్నే వాచ్యలింగముదాహృతమ్. ఱ

కిమ్—(త్రి) ఁ ఆక్షేప = ఆక్షేపము, ం వితర్కయోఃి = ఊహ, 3 నిందాయాం = నింపించుట, ర పరిప్రశ్నే= ప్రశ్నము.

కృమిర్నా క్రిమివత్కీటే లాఉయాం కృమిలే ఖరే,

కృమిఃి—(పు) (క్రిమిశబ్దమువలె) ఁ కీటే= పురుగు, ం లాఉయాం = లత్తుక, 3 కృమిలే = క్రిమియుక్తమగునది, ర ఖరే=గాడిద,

కిర్మీ పలాశేశాలాయాం హేమపుత్ర్యాం చ యోషితి.

కిర్మీ—(సీ) ౧ పలాశే=మోదుగుచెట్టు, ౨ శాలాయాం=గృహము, 3 హేమపుత్ర్యాం=బంగారుబొమ్మ.

తుమాతసీ నీలికయోాః

తుమా—(సీ) ౧ అతసీ=నల్లయగిసెచెట్టు, ౨ నీలికయోాః=నీలిచెట్టు.

క్షేమం స్యాల్లబ్ధరక్షణే, చండాయాం నా శుభే నస్త్రీ కాత్యాయన్యాం చ యోషితి. ౮

క్షేమం—(న) ౧ లబ్ధరక్షణే = దొరకినదానినిగాపాడుట, ౨ చండాయాం = బలురక్కసిచెట్టు, (పు) 3 శుభే = శుభము, (ప్న) ౪ కాత్యాయన్యాం= పార్వతీదేవి. (సీ).

క్షౌమమస్త్రే దుకూలేఽస్త్రీ క్షౌమం వల్కలజాంశుకే, శణజేఽతసీజే

క్షౌమం—(ప్న) ౧ అస్త్రే = బురుజో, ౨ దుకూలే= లెల్లపట్టుచీర, (న) 3 వల్కలజాంశుకే=నారచీర, ౪ శణజే=జనపనారచీర, ౫ అతసీజే=అవిసెనారచీర.

ఖర్శం పారుషే కోషజాంశుకే.

ఖర్శం—(న) ౧ పారుషే = పౌరుషము, ౨ కోశజాంశుకే=పట్టుచీర మొదలయినది.

గమో నాశవివర్తే స్యాదపర్యాలోచనేఽధ్వని,

గమః—(పు) ౧ అశవివర్తే = ఒకానొకజూదము, ౨ అపర్యాలోచనే=అనాలోచన, 3 అధ్వని = మార్గము.

గ్రామః స్వరే సంవసథే

గ్రామః—(పు) ౧ స్వరే = షడ్జాదిస్వరములు, ౨ సంవసథే=గ్రామము.

గ్రీష్మ ఊష్మర్తుభేదయోాः.౧౦

గ్రీష్మః—(పు) ౧ ఊష్మ=ఉబ్బ, ౨ ఋతుభేదయోాः=గ్రీష్మఋతువు.

గుల్మస్సేనాఘుట్టభిదోా సైన్యరక్షణరుగ్భిదోాः, స్తంబే స్త్రియామామలక్యోలావనీవస్త్రవేశ్మసు. ౧౧

గుల్మః—(పు) ౧ సేనా = ౯ గజములు ౯ రథములు ౨౭ అశ్వములు ౮౫ భటులుగలసైన్యము, ౨ ఘుట్టభిదోాः= ఘుట్టములలోవిశేషము, 3 సైన్యరక్షణ=సేనారక్షణము, ౪ రుగ్భిదోాः=గుల్మ

రోగము, ౫ స్తంబే=బోదెలేనిచెట్టు, ౬ ఆమలకీ=ఉసిరికచెట్టు, ౭ వీలావనీ = చిక్కేలకులు, ౮ వస్త్రవేశ్మసు = డేరా.

ఘర్మస్స్యాదాతపే గ్రీష్మే ప్యుష్ణస్వేదాంభసోరపి,

ఘర్మః—(పు) ౧ ఆతపే=ఎండ, ౨ గ్రీష్మే= గ్రీష్మర్తువు, 3 ఉష్ణ=వేడి, ౪ స్వేదాం భసోః=చెమట.

చమూస్సేనావిశేషే చ సేనా మాత్రే చ యోషితి. ౧౨

చమూః—(సీ) ౧ సేనావిశేషే = ౭౨౯ రథములు ౭౨౯ ఏనుఁగులు ౩౧౫౭ అశ్వములు 3౬౪౫ భటులు గలసేన, ౨ సేనామాత్రే=సేన.

జాల్మస్స్యాత్పామరే క్రూరే ఽసమీక్ష్యకారిణి త్రిషు,

జాల్మః—(పు) ౧ పామరే=మూర్ఖుడు, ౨ క్రూరే = క్రూరుడు, 3 అసమీక్ష్యకారిణి=ఆలోచింపక చేయువాఁడు.

జిహ్మస్తు కుటిలే మందే క్లీబం తగరపాదపే. ౧3

జిహ్మః—(పు) ౧ కుటిలే=కుటిలుఁడు, ౨ మందే=మూర్ఖుఁడు, 3 తగరపాదపే= నందివర్ధనపుఁజెట్టు. (న).

తోక్మం కర్ణమలే పుంసి హరితే చ హరిద్యవే,

తోక్మం—(న) ౧ కర్ణమలే=గుబిలి, (పు) ౨ హరితే = పచ్చనిది, (త్రి) 3 హరిద్యవే=పచ్చయవలు.

దమస్తు దమథే దండే కర్దమే దమనే పుమాన్. ౧౪

దమః—(పు) ౧ దమథే = ఇంద్రియనిగ్రహము, ౨ దండే = దండోపాయము 3 కర్దమే = బురద, ౪ దమనే = అణచుట.

దస్మస్తు యజమానే స్యాదపి చౌరే హుతాశనే,

దస్మః—(పు) ౧ యజమానే = యజమానుఁడు, ౨ చౌరే=దొంగ, 3 హుతాశనే=అగ్ని.

ద్రుమో మహీరుహే పారిజాతే కింపురుషేశ్వరే. ౧౫

ద్రుమః—(పు) ౧ మహీరుహే=చెట్టు, ౨ పారిజాతే=పారిజాతవృక్షము, 3 కింపురుషేశ్వరే=కుబేరుఁడు.

ధర్మ్యోఽస్త్రీ పుణ్య ఆచారే
స్వభావోపమయోఃక్రతౌ,
అహింసోపనిషన్న్యాయే నా
ధనుర్యమసోమవే. ౧౬

ధర్మ్యః—(పు) ౧ పుణ్యే = పుణ్యము, ౨ ఆచారే = ఆచారము, 3 స్వభావ = స్వభావము, ౪ ఉపమయోఃసామ్య ము, ౫ క్రతౌ=యజ్ఞము, ౬ అహిం సా=అహింస, ౭ ఉపనిషత్ = ఉపని షత్తు, ౮ న్యాయే = న్యాయము, (పు) ౯ ధనుః = ధనుస్సు, ౧౦ యమ = యముఁడు, ౧౧ సోమవే=సోమయాజి.

శ్యామం దమనకే గంధతృణే
ఽథ శ్యామలే త్రిషు,

శ్యామం—(న) ౧ దమనకే = దవనము, ౨ గంధతృణే=కామంచిగడ్డి, 3 శ్యా మలే=నల్లనిది. (త్రి).

నేమిర్నా తినిశే కూపత్రికా
చక్రాంతయోఃస్త్రియామ్.

నేమిః—(పు) ౧ తినిశే = నెమ్మిచెట్టు, ౨ కూపత్రికా = నూతిగిలక, 3 చక్రాం తయోః = చక్రముయొక్క యంచు. (సీ).

నేమః కాలేఽర్ధా ఖండే
ప్రాకారే క్లైతవేఽపి చ,

నేమః—(పు) ౧ కాలే=కాలము, ౨ అవ ర్ధా=హద్దు, 3 ఖండే = సగము, ౪ ప్రాకారే = కోట, ౫ క్లైతవే = వ్యాజము.

పద్మోఽస్త్రీ పద్మకేవ్యూహనిధి
సంఖ్యాంతరేఽంబుజే. ౧౭.
నా నాగే స్త్రీ ఫంజికా శ్రీ
చారటీ పన్నగేషు చ,

పద్మః—(పు)౧పద్మకే=ఏనుఁగు మొగమున నుండుబొట్లసమూహము, ౨ వ్యూహ =పద్మవ్యూహము, 3 నిధి = పద్మమను నిధి, ౪ సంఖ్యాంతరే=పద్మమనుసంఖ్య, ౫ అంబుజే=తామర, (పు). ౬ నాగే= పద్మకాష్ఠముచెట్టు, (సీ) ౭ ఫంజికా = భారంగి, ౮ శ్రీఃలక్ష్మీదేవి, ౯ చారటీ = మెట్టదామర, ౧౦ పన్నగేషు = సర్పము.

బ్రహ్మీ తు ఫంజికాయాం
స్యాచ్ఛాక మత్స్యప్రభేద

బ్రహ్మీ—(సీ) ౧ ఫంజికాయాం = భా రంగిచెట్టు, ౨ శాక=పొన్నగంటికూర,

యోనిః. ౦౯

3 మత్స్యప్రభేదయోనిః = ఒకానొక మత్స్యము.

బ్రాహ్మీ తు భారతీసోమవల్లరీ బ్రహ్మశాక్తిషు

బ్రాహ్మీ—(స్త్రీ) ౧ భారతీ=సరస్వతీదేవి, ౨ సోమవల్లరీ = పొన్నగంటికూర, 3 బ్రహ్మశాక్తిషు=బ్రహ్మసంబంధమైనశక్తి.

భ్రమోఽంబునిర్గమే భ్రాంతౌ కుందభ్రమణయోరపి. ౨౦

భ్రమః—(పు) ౧ అంబునిర్గమే=జలదారి, భ్రాన్త్యౌ=భ్రాంతి, 3 కుంద=కుందమనెడి సానయంత్రము, ౪ భ్రమణయోః = తిరుగుట.

భామః క్రోధే రవౌ దీప్తౌ

భామః—(పు) ౧ క్రోధే = కోపము, ౨ రవే=సూర్యుఁడు, 3 దీప్తౌ=కాంతి.

భీష్మో గాంగేయఘోరయోః

భీష్మః—(పు) ౧ గాంగేయ=భీష్మాచార్యులు, ౨ ఘోరయోః=భయానకరసము.

భీమోఽమ్లవేతసే ఘోరే శంభౌ మధ్యమపాండవే. ౨౧

భీమః—(పు) ౧ అమ్లవేతసే = పుల్లప్రబ్బచెట్టు, ౨ ఘోరే=భయఙ్కరుఁడు, 3 శంభౌ=శంకరుఁడు, ౪ మధ్యమపాండవే=భీముఁడు.

భూమిర్వసుంధరాయాంస్యాత్ స్థానమాత్రేఽపి చ స్త్రియాం.

భూమిః—(స్త్రీ) ౧ వసుంధరాయాం = భూమి, ౨ స్థానమాత్రే=ప్రదేశము.

భౌమః కుజే చ నరకే పుంసి భూమిభవే త్రిషు. ౨౨

భౌమః—(పు) ౧ కుజే=అంగారకుఁడు, ౨ నరకే=నరకాసురుఁడు, 3 భూమిభవే=భూమియందుఁబుట్టినది. (త్రి).

యమోఽన్యలిఙ్గో యమజే నా కాకే శమనే శనౌ, శరీరసాధనాపేక్షే నిత్యకర్మణి సంయమే. ౨౩

యమః—(త్రి) ౧ యమజే = అమడపిల్లలు, (పు). ౨ కాకే=కాకి, 3 శమనే=యమధర్మరాజు, ౪ శనౌ=శనిగ్రహము, ౫ శరీరసాధనాపేక్షే నిత్యకర్మణి=శరీరమునే సాధనముగాఁగలిగినయొక యోగాంగము, ౬ సంయమే = నియమము.

యామస్తు పుంసి ప్రహరే
సంయమే చ ప్రకీర్తితః,
యామిః కులస్త్రీస్వస్రోః స్త్రీ

యుధ్మో ధనుషి సంయుగే.

రశ్మిః పుమాన్ దీధితౌ స్యా
త్పుంస్త్యప్రగ్రహయోరపి,
రమా లక్ష్మ్యాం రమః కాంతే
రక్తాశోకద్రుమే స్మరే.

రామా యోషాహింగునదీ
ద్యోః క్లీబం వాస్తూకకుష్ఠ
యోః, నా రఘువే చ
వరుణే రైణుకేయే హలా
యుధే. ఎఓ. హాయే చ
పశుభేదే చ త్రిషు చారౌ
సితేఽసితే,

రుమా సుగ్రీవదారేషు విశిష్ట
లవణాకరే. ఎఐ

రుక్మం చ కాంచనే లోహే

లక్ష్మీ స్సంపత్తిశోభయోః,
బుద్ధ్యాద్యష్టదేవీ చ పద్మాయాం

యామః—(పు) ౧ ప్రహరే=జాము, ౨ సంయమే = నియమము.

యామిః—(స్త్రీ) ౧ కులస్త్రీ = కులాంగన, ౨ స్వస్రోఃతోఁబుట్టువు.

యుధ్మః—(పు) ౧ ధనుషి = ధనుస్సు, ౨ సంయుగే=యుద్ధము.

రశ్మిః—(పు) ౧ దీధితౌ=కిరణము, ౨ పక్ష్మ=కంటిరెప్ప, 3 ప్రగ్రహయోఃపగ్గము.

రమా—(స్త్రీ) ౧ లక్ష్మ్యాం=లక్ష్మీదేవి. (పు) ౨ కాన్తే = ప్రియుఁడు, 3 రక్తాశోకద్రుమే = ఎఱ్ఱని యశోకవృక్షము, ౪ స్మరే=మన్మథుఁడు.

రామా—(స్త్రీ) ౧ యోషా=ఆఁడుది, ౨ హింగు=ఇంగువ, 3 నద్యోఃనది, ౪ (న) వాస్తుక = చక్రవర్తికూర, ౫ కుష్ఠయోః = చెంగల్వకోష్టు, ౬ (పు) రఘువే=రామచంద్రుఁడు, ౭ వరుణే=వరుణదేవుఁడు, ౮ రైణుకేయే=పరశురాముఁడు, ౯ హలాయుధే = బలరాముఁడు, ౧౦ హాయే = గుఱ్ఱము, ౧౧పశుభేదే = పెద్దదుప్పి, ౧౨ (త్రి) చారౌ=సుందరమయినది, ౧3 సితే=తెల్లనిది, ౧౪ అసితే=నల్లనిది.

రుమా—(స్త్రీ) ౧ సుగ్రీవదారేషు = సుగ్రీవునిభార్య, ౨ విశిష్టలవణాకరే=ఉప్పురాసులుండెడుచోటు.

రుక్మం—(న) ౧ కాంచనే = బంగారు, ౨ లోహే=ఇనుము.

లక్ష్మీః—(స్త్రీ) ౧ సంపత్తి = సంపద, ౨ శోభయోఃకాన్తి, 3 బుద్ధ్యాద్యష్టదే=

వృద్ధినామౌషధేఽపి చ. ౩౮. ఫలిన్యాం స్త్రీ

బుద్ధియనునోషధి,౮ పద్మాయాం=లక్ష్మీదేవి; ౯ వృద్ధినామౌషధే=వృద్ధియను నోషధి, ౬ ఫలిన్యాం = ప్రేంకణపుజెట్టు.

వమిర్వాంతౌ స్త్రియాం పుంసి హుతాశనే,

వమిః—(సీ) ౧ వాంతౌ = వమనము, ౨ హుతాశనే=అగ్నిహోత్రుఁడు.

వామం ధనే పుంసి హరే కామదేవే పయోధరే.౩౯ వల్గుప్రతీపసవ్యేషు త్రిషు నార్యాం స్త్రియామథ,

వామం—(న) ౧ ధనే = ధనము, ౨ (పు) హరే = శంకరుఁడు, 3 కామదేవే = మన్మథుఁడు, ౪ పయోధరే = మేఘము,౫ (త్రి) వల్గు=సుందరమైనది, ౬ ప్రతీప = ప్రతికూలమయినది, ౭ సవ్యేషు = ఎడమప్రక్కనున్నది, ౮ నార్యాం=ఆఁడుది, (సీ).

వామీ శృగాలీవడబాదాస భీకరభీషు చ. ౪౦

వామీ—(సీ) ౧ శృగాలీ=ఆఁడునక్క, ౨ బడబా=ఆఁడుగుఱ్ఱము, 3 దాసభీ=ఆఁడుగాడిదె, ౪ కరభీషు=ఆఁడుఒంటె.

శమీ సక్తుఫలాయాం చ శింబికాయాం చ వాగుజౌ,

శమీ—(సీ) ౧ సక్తుఫలాయాం = జొన్నిచెట్టు, ౨ శింబికాయాం = కాయధాన్యములపొట్టు, 3 వాగుజౌ = కారుగచ్చచెట్టు.

శ్యామో వటే ప్రయాగస్య వారిదే వృద్ధదారకే. ౪౧. పికే చ కృష్ణహరితోఃపుంసి స్యాత్తద్వతి త్రిషు, మరీచే సింధులవణే క్లీబం స్త్రీ శారిబౌషధే. ౪౨. అప్రసూతాంగనాయాం చ ప్రియంగావపి వాగుజౌ, యమునాయాం త్రియామాయాం కృష్ణత్రివృతికౌషధౌ. ౪౩

శ్యామః—(పు) ౧ ప్రయాగస్యవటే = ప్రయాగతీర్థమునందలి మఱ్ఱిచెట్టు, ౨ వారిదే=మేఘము, 3 వృద్ధదారకే= బొద్దికూరచెట్టు, ౪ పికే = కోవెల, ౫ కృష్ణ = నలుపురంగు, ౬ హరితోః = ఆకుపసుపురంగు, ౭ తద్వతి = ఆరంగులుగలవస్తువు, (త్రి) ౮ మరీచే = మిరియాలు, ౯ సింధులవణే=సైంధవలవణము, ౧౦ (సీ) శారిబౌషధౌ=సుగంధిపాలచెట్టు, ౧౧ అప్రసూతాంగ

నీలికాయామ

నాయాం = ప్రసవించనియావనమధ్య స్థురాలు, ౧౨ ప్రియంగౌ=ప్రేంకణపుఁ జెట్టు., ౧౩ వాగుజౌ = కారుగచ్చ చెట్టు, ౧౪ యమునాయాం = యమునానది, ౧౫ త్రియామాయాం = రాత్రి, ౧౬ కృష్ణ = నల్లపిచ్చుక, ౧౭ త్రివృతికౌషధౌ = తెల్లతెగడ, ౧౮ నీలికాయాం = నీలిచెట్టు.

శ్యామో మాసే మండప కాలయోఃi,

శ్యామః—(పు) ౧ మాసే = మాసము, ౨ మండప = కొలుపుకూటము, 3 కాలయోఃi= కాలము.

శుష్మం తేజసి సూర్యే నా

శుష్మం—(న) ౧ తేజసి = తేజస్సు, ౨ (పు) సూర్యే=సూర్యుఁడు.

సమా సంవత్సరే స్త్రియాం. సర్వసాధుసమానేషు సమం స్యాదభిధేయవత్,

సమా—(స్త్రీ) ౧ సంవత్సరే=సంవత్సరము (త్రి) ౨ సర్వ=సమస్తము, 3 సాధు= మంచిది, ౪ సమానేషు = సమానమైనది

సీమాఽఘాటస్థితిషు త్రేష్వం డణకోశేఽపి చ స్త్రియాం.

సీమా—(స్త్రీ) ౧ ఆఘాట=పొలిమేర, ౨ స్థితి=ఉనికి, 3 త్రేషు = పొలము, ౪ అండణకోశే = ముష్కము.

సూక్ష్మంస్యాత్త్రైకతవేఽథ్యాత్త్రేష్వ పుంస్యణౌ త్రిషు చాల్పకే, సూక్ష్మం త్వీరే చ నభసి

సూక్ష్మం—(న) ౧ త్రైకతవే = వ్యాజము, ౨ అథ్యాత్త్రేష్య = జ్ఞానము, 3 అణౌ= అణువు, (పు) ౪ అల్పకే = సన్నము, (త్రి) (న) ౫ త్వీరే=పాలు, ౬ నభసి= ఆకసము.

సోమస్తు హిమదీధితౌ. 3౬ వానరే చ కుబేరే చ పితృదేవే సమీరణే, ఐస్తుప్ర

సోమః—(పు) ౧ హిమదీధితౌ = చంద్రుఁడు, ౨ వానరే = కోఁతి, 3 కుబేరే = కుబేరుఁడు, ౪ పితృదేవే =

భేదే కర్పూరే నీరే సోమలతౌషధౌ. 32

సోముఁడనుబిత్తదేవత, ౫ సమీరణే=వాయువు, ౬ వస్తుప్రభేదే = సోమమనువస్తువు, ౭ కర్పూరే = కర్పూరము, ౮ నీరే = ఉదకము, ౯ సోమలతౌషధౌ=సోమలత.

హిమం తుషారమలయోద్భవయోస్స్యాన్న పుంసకమ్, శీతలే వాచ్యలింగోఽథ హోమిర్వా పావకే ఘృతే.

హిమం—(న) ౧ తుషార = మంచు, ౨ మలయోద్భవయోః = చందనము, 3 శీతలే=చల్లనిది. (త్రి)

హోమిః—(పు) ౧ పావకే = అగ్ని, ౨ ఘృతే=నెయ్యి.

మ త్రికం.

మూఁడక్షరములుగల మకారాంత శబ్దములు.

అధమ స్స్యాన్నగర్హ్యాజనే౨

అధమః—(పు) ౧ గర్హ్యాజనే=నిందింపఁదగినవాఁడు.

ఽగమ శ్శాస్త్ర ఆగతౌ,

ఆగమః—(పు) ౧ శాస్త్రే=శాస్త్రము, ౨ ఆగతౌ=వచ్చుట.

ఆశ్రమో బ్రహ్మచర్యాదౌ వానప్రస్థే మఠే వనే. 3౯. అస్త్రియామ్

ఆశ్రమః—(పు) ౧ బ్రహ్మచర్యాదౌ = బ్రహ్మచర్యాద్యాశ్రమము, ౨ వానప్రస్థే=మునులుండుతావు, 3 మఠే=మఠము, ౪ వనే=అడవి.

ముత్తమా దుగ్ధికాయాం స్త్రీ త్రిషు భద్రకే,

ఉత్తమా—(స్త్రీ) ౧ దుగ్ధికాయాం=పిన్నపాలచెట్టు, ౨ భద్రకే = మంగళకరమైనది.

ఉద్దామో బంధరహితే స్వతంత్రే చ ప్రచేతసి. ౪౦

ఉద్దామః—(పు)౧ బంధరహితే=బంధములేనివాఁడు, ౨ స్వతంత్రే = స్వతంత్రుఁడు, 3 ప్రచేతసి=వరుణుఁడు.

కలమః పుంసి లేఖన్యాం ఖాలౌ పాటచ్చరేఽపి చ,

కలమః—(పు) ౧ లేఖన్యాం=కలము, ౨ ఖాలౌ = వరిపైరు, 3 పాటచ్చరే = భాంగవాఁడు,

కుసుమం స్త్రీరజోనేత్రరోగ
యోః ఫలపుష్పయోః. ౪౧

కుసుమం—(న) ౧ స్త్రీరజః=రజోరక్తము, ౨ నేత్రరోగయోః = నేత్రరోగము, 3 ఫల = ఫలము, ౪ పుష్పయోః = పువ్వు.

కృత్రిమం లవణభేదే నా
సిల్పాకే రచితే త్రిషు,

కృత్రిమం—(న) ౧ లవణభేదే=లవణవిశేషము, (పు) ౨ సిల్పాకే = అందుగుబంకతో చేయఁబడిన ధూపద్రవ్యము, (త్రి). 3 రచితే=చేయఁబడినది.

గోలోమీ శ్వేతదూర్వా
యాం స్యాద్వచాభూతకే
శయోః. ౪౨

గోలోమీ—(పు)౧ శ్వేతదూర్వాయాం=తెల్లగఱిక, ౨ వచా=వస, 3 భూతకేశయోః=మరులుజడచెట్టు.

గోధూమో నాగరంగే స్యా
దోషధిప్రీహిభేదయోః,

గోధూమః—(పు) ౧ నాగరంగే=నారింజచెట్టు, ౨ ఓషధి=ఓషధివిశేషము, 3 ప్రీహిభేదయోః=గోధుమలు.

గౌతమో నా మునౌ బుద్ధే
రోచనీదుర్గయోః స్త్రియామ్. ౪౩

గౌతమః—(పు) ౧ మునౌ=గౌతమముని ౨ బుద్ధే=బుద్ధదేవుఁడు, (నీ) 3 రోచనీ=గోరోచనము, ౪ దుర్గయోః=పార్వతీదేవి.

తలిమం కుట్టిమే తల్పే చంద్ర
హాసే వితానకే,

తలిమం—(న) ౧ కుట్టిమే = అతికట్టడపుభూమి, ౨ తల్పే = పానుపు, 3 చంద్రహాసే=పెద్దకత్తి, ౪ వితానకే = చాందినీ.

దాడిమస్తుత్రిలింగస్యా
దేలాయాం కరకే త్రిషు. ౪౪

దాడిమః—(త్రి) ౧ ఏలాయాం=ఏలకుతీఁగ, ౨ కరకే=కరకచెట్టు.

నిష్కర్మో బుద్ధిసంపత్తౌ నిర్గ
మే దుష్కులేఽపి చ,

నిష్కర్మః—(పు) ౧ బుద్ధిసంపత్తౌ = బుద్ధిసామర్థ్యము, ౨ నిర్గమే=బయలువెడలుట, 3 దుష్కులే = చెడ్డవంశము.

నిగమో వాణిజే పుర్యాం క
ట్టే వేదే వణిక్పథే. ౪౫

నిగమః—(పు) ౧ వాణిజే = వర్తకుఁడు, ౨ పుర్యాం = పట్టణము, 3 కట్టే =

సంభ్రమ స్సాధ్వసేఽపి స్యా
త్సంవేగాదరయోరపి. ౫౫

సంభ్రమః—(పు) ౧ సాధ్వసే=భయము, ౨ సంవేగ=తొందర, 3 ఆదరయోఃఆదరణము.

స త్తమస్స్యాత్పూజ్యతమే సా
ధీయస్యుత్తమే త్రిషు,

సత్తమః—(త్రి) ౧ పూజ్యతమే=మిక్కిలి పూజింపఁదగినవాఁడు, ౨ సాధీయసి = సజ్జనుఁడు, 3 ఉత్తమే = ఉత్తముఁడు.

సరమా కుక్కురీ దేవశునోర్యా
స్యాద్రాత్రిసీభిది. ౫౬

సరమా—(సీ) ౧ కుక్కురీ=ఆఁడుకుక్క, ౨ దేవశునోర్యాఃసరమయను దేవశునకము, 3 రాత్రిసీభిది = ఒకానొక రాత్రి.

సుషమాత్యంత శోభాయాం
స్త్రీ చారౌ చసమే త్రిషు,

సుషమా—(సీ) ౧ అత్యంతశోభాయాం=గొప్పకాంతి, (త్రి) ౨ చారౌ=సుందరము, 3 సమే సమానమైనది.

సుక్షీమశీతలే చారౌ త్రిషు
నా పన్నగాంతరే. ౫౭

సుక్షీమః—(త్రి) ౧ శీతలే = చల్లనిది, ౨ చారౌ=సుందరమైనది, (పు) 3 పన్నగాన్తరే=సర్పవిశేషము.

మ చతుష్కం.

నాలుగక్షరములుగల మకారాంత శబ్దములు.

ఖవేదనుపమాసు ప్రతీకిన్యాం
స్త్రీ త్రిషూత్తమే,

అనుపమా—(సీ) ౧ సుప్రతికిన్యాం=నైబుతిదిగ్గజముభార్య, (త్రి) ౨ ఉత్తమే =ఉత్తముఁడు.

అభ్యాగమో విరోధాజిఘూ
తాభ్యుద్గమనాంతికే. ౫౮

అభ్యాగమః—(పు) ౧ విరోధ=ద్వేషము, ౨ ఆజి = యుద్ధము, 3 ఘూత=దెబ్బ, ౪ అభ్యుద్గమన = ఎదురొక్కుట, ౫ అన్తికే=సమీపము.

ఉపక్రమస్తూపధాయాం జ్ఞా
త్వారంభే చ విక్రమే, చికి
త్సాయా

కొనియారంభించుట, 3 విక్రమే = పరాక్రమము, ర చికిత్సాయాం = చికిత్స చేయుట.

ముపగమః స్వీకారేఽంతికసర్పణే. ౫౯

ఉపగమః—(పు) ౧ స్వీకారే = స్వీకరించుట, ౨ అంతికసర్పణే=సమీపించుట.

జలగుల్మో జలావర్తే కచ్ఛపే జలచత్వరే,

జలగుల్మః—(పు) ౧ జలావర్తే=నీటిసుడి, ౨ కచ్ఛపే=కూర్మము, 3 జలచత్వరే=కోనేరు.

దండయామస్తు కీనాశే దివసే కుంభసంభవే. ౬౦

దండయామః—(పు) ౧ కీనాశే=యముడు, ౨ దివసే = పగలు, 3 కుంభసంభవే = అగస్త్యుడు.

ప్లవంగమస్తు మండూకే తథా శాఖామృగేఽపి చ,

ప్లవంగమః—(పు) ౧ మండూకే = కప్ప, ౨ శాఖామృగే=కోతి.

పరాక్రమో విక్రమే స్యాత్సామర్థ్యోద్యోగయోరపి.

పరాక్రమః—(పు) ౧ విక్రమే=పరాక్రమము, ౨ సామర్థ్య=సామర్థ్యము, 3 ఉద్యోగయోః = ప్రయత్నము.

మహాపద్మః పుమాన్నాగనిధి సంఖ్యాంతరేషు చ,

మహాపద్మః—(పు)౧ నాగ=సర్పవిశేషము, ౨ నిధి = మహాపద్మమనునిధి, 3 సంఖ్యాంతరేషు=మహాపద్మమనుసంఖ్య.

యాతయామోఽన్యవజీర్ణేపరిభుక్తోజ్ఝితేఽపి చ. ౬౨

యాతయామః—(త్రి) ౧ జీర్ణే = చినిగిపోయినది, ౨ పరిభుక్తోజ్ఝితే=అనుభవించి విడిచిపెట్టఁబడినది.

సార్వభౌమస్తు దిఙ్నాగే సర్వపృథ్వీపతావపి,

సార్వభౌమః—(పు) ౧ దిఙ్నాగే=కుబేరదిగ్గజము, ౨ సర్వపృథ్వీపతౌ=చక్రవర్తి.

మ పంచకం.

అయిదక్షరములుగల మకారాంత శబ్దములు.

అభ్యుపగమస్తు పుంసి స్వీకారేఽంతికసమాగమే చ.

అభ్యుపగమః—(పు) ౧ స్వీకారే = స్వీకరించుట, ౨ అంతికసమాగమే=సమీపించుట.

నక్షత్రనేమిరుక్తా రేవత్యాం నా ధ్రువే చంద్రే.

ఇతి మాంతవర్గః.

నక్షత్రనేమిః—(పు) ౧ రేవత్యాం = రేవతీనక్షత్రము, ౨ ధ్రువే=ధ్రువుఁడు, 3 చంద్రే=చంద్రుఁడు.

ఇది మాంతవర్గము.

యైకమ్.

యో నా వాయా యమనే యాయాత్రాప్తి ధూమిత త్యాగేషు, వారణయోగస మజ్ఞాయానేషు పుమాంస్తు గంతరి విఖ్యాతః. ౧

ఏకాక్షర యశబ్దములు.

యః—(పు) ౧ వాయా = గాలి, ౨ యమనే=యముఁడు, (సీ) 3 యాత్రా =దేశాంతరయాత్ర, ౪ ఆప్తి = పొందుట, ౫ ధూమిత = పొగవేయఁబడినది, ౬ త్యాగేషు=ఈని, ౭ వారణ= ఏనుఁగు, ౮ యోగ = యోగము, ౯ సమజ్ఞా = కీర్తి, ౧౦ యానేషు = ప్రయాణము, (పు) ౧౧ గంతరి = పోవువాఁడు.

జ్యా మాతరి వసుధాయాం మార్వ్యాం

జ్యా—(సీ) ౧ మాతరి = తల్లి, ౨ వసుధాయాం=భూమి, 3 మార్వ్యాం = అల్లెత్రాడు.

ద్యు ర్నభమహ్ని గగనే చ, నా జ్వాలనే

ద్యు—(న) ౧ అహ్ని = దివసము, ౨ గగనే=ఆకాశము, (పు) 3 జ్వలనే= అగ్ని.

ద్యౌస్త్రిదశాలయత్రిదశవర్త్మ నోర్యోషిత్. ౨

ద్యౌః—(సీ) ౧ త్రిదశాలయ=స్వర్గము, ౨ త్రిదశవర్త్మనోః=ఆకాశము.

య ద్విరేకం.

రెండక్షరములుగల యకారాంత శబ్దములు.

అర్ఘ్యం శిలాజతున్యర్థ్యోబుధే న్యాయ్యే చ వాచ్యవత్,

అర్ఘ్యం—(న) ౧ శిలాజతుని = శిలాజిత్తు, (త్రి) ౨ బుధే = తెలివిగలది, 3 న్యాయ్యే = న్యాయముతోఁగూడి

అంత్యస్తు పుంసి ముస్తాయా మంతోద్భాతేఽధమే త్రిషు.

అంత్యః—(పు) ౧ ముస్తాయాం = తుంగము స్తె, ౨ అంతోద్భాతే = కడనపుట్టినవాఁడు, (త్రి) అధమే = నీచుఁడు.

అర్ఘ్యమర్ఘస్య యోగ్యే స్యా దర్ఘార్థేఽపి చ వాచ్యవత్,

అర్ఘ్యం—(త్రి) ౧ అర్ఘస్య యోగ్యే = పూజింపఁదగినది, ౨ అర్ఘార్థే=పూజా ద్రవ్యము.

అన్యోఽసభృశేతరయోః

అన్యః—(త్రి) ౧ అసభృశ = సాటిలేనిది, ౨ ఇతరయోఃవేఱైనది.

ఆర్యః స్యాత్స్వామివైశ్యయోః.

ఆర్యః—(పు) ౧ స్వామి = ప్రభువు, ౨ వైశ్యయోఃవైశ్యుఁడు.

ఆస్యం ముఖే చ తన్మధ్యే తద్భవే చ స్త్రియాం స్థితౌ,

ఆస్యం—(న) ౧ ముఖే = ముఖము, ౨ తన్మధ్యే = నోరు, 3 తద్భవే = ముఖమునఁబుట్టినది, (సీ) ౪ స్థితౌ = ఉనికి.

ఇజ్యా దానేఽధ్వరేఽర్చాయాం సంగమే స్త్రీ గురౌ త్రిషు.

ఇజ్యా—(సీ) ౧ దానే = దానము, ౨ అధ్వరే=యజ్ఞము, 3 అర్చాయాం = పూజ, ౪ సంగమే=సంబంధము, (త్రి) ౫ గురౌ=పూజ్యుఁడు.

ఇభ్యా కరేణుశల్లక్యోః స్త్రియామాఢ్యే చ వాచ్యవత్,

ఇభ్యా—(సీ) ౧ కరేణు=ఆఁడేనుఁగు, ౨ శల్లక్యోః = అంచుగుచెట్టు, (త్రి) 3 ఆఢ్యే=ధనవంతుఁడు.

కశ్యం త్రిషు కశార్హే స్యా త్క్లీబం మద్యశ్వమధ్యయోః.

కశ్యం—(త్రి) ౧ కశార్హే = కొరడాదెబ్బలుకుఁదగినది, (న) ౨ మద్య = కల్లు, 3 అశ్వమధ్యయోః = గుఱ్ఱము నడుము.

కన్యా కుమారికానార్యోషధీరాశిభేదయోః,

కన్యా—(సీ) ౧ కుమారికా = పెండ్లికానిది, ౨ నార్యోః = ఆఁడుది, 3 ఓషధీ = ఓషధివిశేషము, ౪ రాశిభేదయోఃకన్యారాశి.

ఋణో రోగాంతరే వేశ్మ కల్పాంతాపచయేషు చ. ౭

ఋణం—(పు) ౧ రోగాంతరే=ఋణరోగము, ౨ వేశ్మ=ఇల్లు, 3 కల్పాంత=ప్రళయకాలము, ౪అపచయేషు=ఋణించుట

కల్యం ప్రభాతే క్లీబంస్యాత్ కలోన్య వాక్ప్రతివర్జితే, సజ్యనీరోగదక్షేషుకల్యాణ వచనేఽపి చ. ఽ. ఉపాయ వచనేఽపి స్యాత్త్రిషు మద్యే తు యోషితి,

కల్యం—(ఖ) ౧ ప్రభాతే=ప్రాతఃకాలము, (త్రి) ౨ వాక్ప్రతివర్జితే = చెవిటి మూఁగ, 3 సజ్య = సన్నద్ధుఁడు, ౪ నీరోగ=రోగములేనిది, ౫ దక్షేష= నేర్పరి, ౬ కల్యాణవచనే=మంగళకర మైనవాక్కు, ౭ ఉపాయవచనే = ఉపాయపుమాట, (స్త్రీ)ర మద్యే=కల్లు.

కర్మ్యా బృహతికాయాంస్యా త్కాంచ్యాం మధ్యే భబంధనే. ౯. హార్యాదీనాం ప్రకోష్టే చ

కర్మ్యా—(స్త్రీ) ౧ బృహతికాయాం=ఉత్తరీయము, ౨ కాంచ్యాం = మొలనూలు, 3 మధ్యేభబంధనే=ఏనుఁగు నడుమునఁగట్టెడుమోకు, ౪ హార్యాదీనాంప్రకోష్టే=తొట్టికట్టు.

కార్యం హేతౌ ప్రయోజనే,

కార్యం—(న) ౧ హేతౌ = కారణము, ౨ ప్రయోజనే=పని.

కావ్యం గ్రంథే పుమాన్ శుక్రే కావ్యా స్యాత్పూతనాధియోః. ౧౦

కావ్యం—(న) ౧ గ్రంథే = గ్రంథము, (పు) ౨ శుక్రే = శుక్రుఁడు, (స్త్రీ) 3 పూతనా = పూతనయనురాక్షసి, ౪ ధియోఃబుద్ధి.

కాంస్యం వాద్యాంతరే పాన పాత్రే స్యాత్తైజసాంతరే,

కాంస్యం—(న) ౧ వాద్యాంతరే=కంచుతాళము, ౨ పానపాత్రే = గిన్నె, 3 తైజసాంతరే=కంచు.

కాయః కదైవతే మూర్తౌ స్సంఘేలక్ష్యస్వభావయోఃౖ, ౧౧. మనుష్యతీర్థే కాయం స్యాత్

కాయః—(పు)౧ కదైవతే=బ్రహ్మతీర్థము, ౨మూర్తౌ=శరీరము, 3 సంఘె=సమూహము, ౪ లక్ష్య = గుఱి, ౫ స్వభావయోఃస్వభావము, (త్రి) ౬ మనుష్యతీర్థే=ఋషితర్పణయోగ్యమయిన స్థానము.

క్రియాతూపాయచేష్టయోశ్చ, ఆరంభే నిష్కృతౌ పూజాసంప్రధారణకర్మసు.౧౭ శిక్షాచికిత్సాకరణే

క్రియా—(సీ) ౧ ఉపాయ=ఉపాయము, ౨ చేష్టయోశ్చ=కదలిక, 3 ఆరంభే = ప్రారంభము, ౪ నిష్కృతౌ = ప్రాయశ్చిత్తము, ౫ పూజా=పూజ, ౬ సంప్రధారణ = వ్యవహారమునందు నిశ్చయము గలిగించుసాక్ష్యము, ౭ కర్మసు =పని, ౮ శిక్షా = శిక్ష, ౯ చికిత్సా = చికిత్స, ౧౦ కరణే=చేయుట.

కుడ్యం భిత్తౌ విలేపనే,

కుడ్యం—(న) ౧ భిత్తౌ = గోడ, ౨ విలేపనే=పూత.

కుల్యం స్యాత్కీకసేఽప్యష్ట ద్రోణీశూర్పామిషేషు చ. ౧౩. కుల్యా పయఃప్రణాల్యాంచ నద్యాం జీవంతికౌషధే, కులోద్భవే కులహితే త్రిషు మాన్యే పునఃపుమాన్.౧౪

కుల్యం—(న) ౧ కీకసే=ఎముక, ౨ అష్టద్రోణీ = ఎనిమిదిద్రోణములకొలత, 3 శూర్ప=చేట, ౪ ఆమిషేషు=మాంసము, (సీ). ౫ పయఃప్రణాళ్యాం = నీరుపోయెడిగొట్టము, ౬ నద్యాం = నది, ౭ జీవన్తికౌషధే = తిప్పతీగె, (త్రి) ౮ కులోద్భవే=కులమందుబుట్టినది, ౯ కులహితే = కులహితుఁడు, (పు). ౧౦ మాన్యే = గౌరవింపఁదగినవాఁడు.

కృత్యా క్రియాదేవతయోశ్చ స్త్రీషు విద్విష్టకార్యయోశ్చ,

కృత్యా—(సీ) ౧ క్రియా=చేయుట, ౨ దేవతయోశ్చ=దేవత, (త్రి) 3 విద్విష్ట=ద్వేషముకలవాఁడు, ౪ కార్యయోశ్చ =పని.

గయస్సాన్నత్వశుభ రాజర్షేర్భేదే తీర్థే పునర్గయా.౧౫

గయః—(పు) ౧ పశు=గయుఁడను వానరుఁడు, ౨ రాజర్షేర్భేదే = గయుఁడనురాజు, (సీ) 3 తీర్థే=గయయను తీర్థము.

గవ్యం నపుంసకం జ్యాయాం రాగద్రవ్యేఽప్యథ స్త్రీ

గవ్యం—(న) ౧ జ్యాయాం=అల్లెత్రాడు, ౨ రాగద్రవ్యే=రాగద్రవ్యము; (సీ) 3

యాం, గోసమూహే త్రి లింగం తు గోదుగ్ధాదౌ చ గోహితే. ౧౬

గోసమూహే=ఆవులమంద, (త్రి) ౪ గోదుగ్ధాదౌ=ఆవుపాలు మొదలగునది, ౫ గోహితే=గోవునకుహితమయినది.

గ్రామ్యం స్త్రీకరణే క్లీబేఽశ్లీల ప్రాకృతయోస్త్రిషు,

గ్రామ్యం—(న) ౧ స్త్రీకరణే = రతిబంధ విశేషము, (త్రి) ౨ అశ్లీల = అసభ్య మైనది, 3 ప్రాకృతయోఃపామరము.

గుహ్యం రహస్యుపస్థే చ గుహ్యః కమఠదంభయోః.

గుహ్యం—(న) ౧ రహసి=రహస్యము, ౨ ఉపస్థే=భగము, (పు) 3 కమఠ=తాబేలు, ౪ దంభయోఃడంబము.

గృహ్యం గుదే గ్రంథభేదే క్లీబం శాఖాపురేస్త్రియాం. గృహాసక్తమృగాదౌ నా త్రిపు చాసై్వరిపశుయోః.

గృహ్యం—(న) ౧ గుదే=గుదస్థానము, ౨ గ్రంథభేదే=గృహ్యసూత్రము,(స్త్రీ) 3 శాఖాపురే=పేట, (పు) ౪ గృహాసక్తమృగాదౌ=పెంపుడుమృగములో నగునది, (త్రి) ౫ అసై్వరి = పరాధీనము, ౬ పశుయోఃస్వాధీనము.

గేయం తు గీతే గేయస్స్యాద్గాతవ్యే గాయనే త్రిషు,

గేయం—(న) ౧ గీతే=సంగీతము, (త్రి) ౨ గాతవ్యే = గానముచేయఁదగినది, 3 గాయనే=గాయకుఁడు.

గోప్యో దాసీసుతే పుంసి రక్షణేయేఽభిధేయవత్. ౧౭

గోప్యః—(పు) ౧ దాసీసుతే = పనిచేయువాఁడు, (త్రి) ౨ రక్షణీయే=రక్షింపఁదగినవాఁడు.

చవ్యం తు చవికే క్లీబం వచాయామపి యోషితి,

చవ్యం—(న)౧ చవికే=మందుదినుసు,(స్త్రీ) ౨ వచాయాం=వస,

చయస్సమూహే ప్రాకారే మూలబంధే సమాహృతౌ.

చయఃం—(పు) ౧ సమూహే = సమూహము, ౨ ప్రాకారే=కోటకొరడు. 3 మూలబంధే=పునాది, ౪ సమాహృతౌ =సంగ్రహము.

చిత్యం మృతకచైత్యే స్యాచ్చిత్యా మృతచితౌ స్త్రియాం,

చిత్యం—(న) ౧ మృతకచైత్యే = గోరి, ౨ మృతచితౌ=శవదాహముకొఱకుఁ బేర్చిన కాష్ఠాదులు,

నైత్యమాయతనే బుద్ధబింబే నోద్దేశపాదపే. ౨౧

నైత్యం—(న) ౧ ఆయతనే = గుడి, ౨ బుద్ధ=బుద్ధుఁడు, 3 బింబే=బింబము, (పు) ౪ ఉద్దేశపాదపే=రచ్చ చెట్టు.

చోద్యం స్యాదద్భుతే ప్రశ్నే చోదనాహ్వే తువాచ్యవత్,

చోద్యం—(న) ౧ అద్భుతే=ఆశ్చర్యము, ౨ ప్రశ్నే = ప్రశ్నించుట, (త్రి). 3 చోదనాహ్వే=ప్రేరణచేయఁదగినది.

ఛాయా స్యాదాతపాభావే ప్రతిబింబార్కయోషితోః ౨౨. పాలనోత్కోచయోర్దీప్తిసచ్ఛోభాపంక్తిషు స్త్రియాం,

ఛాయా—(సీ) ౧ ఆతపాభావే=నీడ, ౨ ప్రతిబింబే=ప్రతిబింబము, 3 అర్కయోషితోః=ఛాయాదేవి, ౪ పాలన=సంరక్షించుట, ౫ ఉత్కోచయోః = =లంచము, ౬ దీప్తి = వెలుఁగు, ౭ సచ్ఛోభా=మంచికాంతి, ౮ పంక్తిషు=వరుస.

జయా జయంతీతిథిభిత్పథ్యోమాతత్సఖీషు చ. ౨౩.అగ్నిమంథే నా జయంతే విజయే చ యుధిష్ఠిరే,

జయా—(సీ) ౧ జయంతీ=తక్కలి చెట్టు ౨ తిథిభిత్=తిథివిశేషము, 3 పథ్యా =కరక చెట్టు, ౪ ఉమా=పార్వతీదేవి, ౫ తత్సఖీషు = పార్వతీదేవి చెలికత్తె, ౬అగ్నిమంథే=నెల్లి చెట్టు,(పు) ౭ జయన్తే=జయంతుఁడు, ౮ విజయే = అర్జునుఁడు, ౯ యుధిష్ఠిరే=ధర్మరాజు.

జన్యం హట్టే పరీవాదే సంగ్రామే చ నపుంసకమ్. ౨౪ జన్యా మాతృపయస్యాయాం జన్యస్సాజ్జనకే పుమాన్, త్రిషూత్పాద్యజనిత్రోశ్చ నవోఢాజ్ఞాతిభృత్యయోః.౨౫.వగస్నిగ్ధే౨

జన్యం—(న) ౧ హట్టే = అంగడివీథి, ౨ పరీవాదే=అపవాదము, 3 సంగ్రామే=యుద్ధము, (సీ) ౪ మాతృపయస్యాయాం = తల్లిచెలికత్తె, (పు) ౫ జనకే=తండ్రి, (త్రి), ౬ ఉత్పాద్య = పుట్టింపఁదగినవాఁడు, ౭ జనిత్రోః = పుట్టించువాఁడు, ౮ నవోఢాజ్ఞాతి= తోడిపెండ్లికూతురు, ౯ భృత్యయోః =భృత్యుఁడు, ౧౦ వరస్నిగ్ధే = భర్తస్నేహితుఁడు.

ధజన్యుస్స్యాత్పుంసి ప్రాణ్యగ్నిధాతృషు,

త్రయీ త్రివేద్యాం త్రితయేన నా

తార్క్ష్యోశ్వసర్పయోః. అక. గరుడాగ్రజే సుపర్ణే చ పుంసి క్లీబే రసాంజనే,

తిష్యో నక్షత్రభేదే స్యాత్కలా ధాత్ర్యాం చ యోషితి. అ౨

ద్రవ్యం స్యాత్పిత్తతైవిత్తే పృథివ్యాదౌ విలేపనే, బం చ భేషజే భవ్యే ద్రవికారే చ వాచ్యవత్. అర

దస్యుశ్చౌరే పుంసి రిపౌ

దాయస్సోల్లుంతభాషణే, విభక్తవ్యపితృద్రవ్యే తథా హరణదానయోః. అ౯

దివ్యం లవంగే ధాత్ర్యాం స్త్రీవల్గౌ దివిభవే త్రిషు,

జన్యుః—(పు) ౧ ప్రాణి = జంతువు, ౨ అగ్ని=అగ్నిహోత్రుడు, 3 ధాతృషు =బ్రహ్మదేవుడు.

త్రయీ—(సీ) ౧ త్రివేద్యాం=మూడు వేదములు, (స్న) త్రితయేన = మూటి యొక్క-సమూహము.

తార్క్ష్యః—(పు) ౧ అశ్వ = గుఱ్ఱము, ౨ సర్పయోః=సర్పము, 3 గరుడాగ్రజే= అనూరుడు, రసుపర్ణే=గరుత్మంతుడు, (న) ౪ రసాంజనే=రజసాంజనము.

తిష్యః—(పు) ౧ నక్షత్రభేదే=పుష్యమీ నక్షత్రము, ౨ కలా = కలయుగము, (సీ) 3 ధాత్ర్యాం=ఉసిరికచెట్టు

ద్రవ్యం—(న) ౧ పిత్తలే = ఇత్తడి, ౨ విత్తే=ధనము, 3 పృథివ్యాదౌ=పృథివ్యాదిద్రవ్యములు, రవిలేపనే=పూత, ౪ భేషజే=ఔషధము, (త్రి)౫ భవ్యే మంగళము, ౬ ద్రవికారే=చెట్టు సంబంధమైనవస్తువు.

దస్యుః—(పు)౧ చౌరే=దొంగ, ౨ రిపౌ= శత్రువు.

దాయః—(పు) ౧ సోల్లుంతభాషణే=ఎత్తిపొడుపుమాట, ౨ విభక్తవ్యపితృద్రవ్యే=పంచుకొనఁబడినతండ్రిసొత్తు, 3 హరణ=హరించుట, ౪ దానయోః = ఇచ్చుట.

దివ్యం—(న) ౧ లవంగే=లవంగము, (సీ) ౨ ధాత్ర్యాం=ఉసిరికచెట్టు, (త్రి) 3 వల్గౌ = మనోహరమయినది, ౪ దివిభవే=స్వర్గమందుత్పన్నమయినది.

దూష్యం త్రిషు దూషణీయే శ్లోబం వస్త్రే చ తద్దృహే.

దూత్యం దూతస్వభావే చ భావే కర్మణ్యపి స్మృతం,

దైత్యోఽసురే సురాయాం తు దైత్యా చండౌషధావపి. 3౧

ధన్యాధాత్ర్యామలక్యోస్స్యా ద్ధన్యం పుణ్యవతి, త్రిషు

ధాన్యం వ్రీహిషు ధన్యాకే

ధిష్ణ్యం స్థానాగ్నిసద్మసు. 3౨ శక్వాపృక్షేఽప్య

ధ నయో నీతిద్యూతవిశేషయోః,

నాట్యం తౌర్యత్రికే లాస్యే

నిత్యం స్యాత్సంతతేఽపి చ. 33. శాశ్వతే త్రిషు

పథ్యా స్త్రీ హరీతక్యాం హితే త్రిషు,

పద్యం శ్లోకే పుమాం శ్చాద్రే పద్యా వర్త్మని కీర్తితా.

దూష్యం—(త్రి) ౧ దూషణీయే=దూషింపఁదగినది, (న) ౨ వస్త్రే=వస్త్రము, 3 తద్గృహే=డేరా.

దూత్యం—(న) ౧ దూతస్వభావే=దూతయొక్క-స్వభావము, ౨ భావే=దూత, 3 కర్మణి=దూతకృత్యము.

దైత్యః—(పు) ౧ అసురే=రాక్షసుఁడు, (స్త్రీ) ౨ సురాయాం=కల్లు, 3 చండౌషధౌ=చండమనునోషధి.

ధన్యా—(స్త్రీ) ౧ ధాత్ర్యాం=దాది, ౨ ఆమలక్యోః=ఉసిరికచెట్టు, (త్రి) 3 పుణ్యవతి=ధన్యురాలు.

ధాన్యం—(న) ౧ వ్రీహిషు=నవధాన్యములు, ౨ ధన్యాకే=కొతిమిరి.

ధిష్ణ్యం—(న) ౧ స్థాన = స్థానము, ౨ అగ్ని = అగ్ని, 3 సద్మసు=గృహము, ౪ శక్వా = బలము, ౫ ఋక్షే = నక్షత్రము.

నయః—(పు) ౧ నీతి = నీతి, ౨ ద్యూతవిశేషయోఃజూదములోనొకభేదము.

నాట్యం—(న) ౧ తౌర్యత్రికే=నృత్తగీతవాద్యములు, ౨ లాస్యే=నృత్యము.

నిత్యం—(న) ౧ సంతతే = ఎడతెగనిది, (త్రి) ౨ శాశ్వతే=నాశములేనిది.

పథ్యా—(స్త్రీ) ౧ హరీతక్యాం = కరకచెట్టు, (త్రి) ౨ హితే = ఇష్టమయినది.

పద్యం—(న)౧ శ్లోకే = శ్లోకము, (పు) ౨ శ్చుద్రే=శూద్రుఁడు, (స్త్రీ) 3 వర్త్మని=మార్గము.

పాక్యం బిడాఖ్యలవణే యవ
క్షారే పునః పుమాన్,

పాక్యం—(న) ౧ బిడాఖ్యలవణే=బిడా
లవణము, (పు) ౨ యవక్షారే=యవ
క్షారము.

ప్రాయో మరణానశనే మృ
త్యౌ బాహుల్యతుల్యయోశ్చ

ప్రాయఃం—(పు) ౧ మరణానశనే = మర
ణముకొఱకైన యుపవాసము, ౨
మృత్యౌ = చావు, 3 బాహుళ్య =
తఱచు, ౪ తుల్యయోశ్చ=సమానము.

ప్రియో హృద్యేఽన్యవత్పుంసి వృద్ధినామౌషధే ధవే,

ప్రియఃం—(త్రి) ౧ హృద్యే = మనోహర
మైనది,(పు) ౨ వృద్ధినామౌషధే=వృద్ధి
యనునోషధి, 3 ధవే= పెనిమిటి.

పీయూషః కాలే రవౌ ఘూకే
నా

పీయూషఃం—(పు) ౧ కాలే = కాలము, ౨
రవౌ=సూర్యుఁడు, 3 ఘూకే=గ్రుడ్డి
గూబ.

పుణ్యం శోభనే త్రిషు. 3క్లీబం ధర్మే చ సుకృతే

పుణ్యంఃం—(త్రి) ౧ శోభనే = మంగళకర
మైనది, (న) ౨ ధర్మే = ధర్మము, 3
సుకృతే = పుణ్యము.

పుష్యః కలియుగే స్మృతః, నక్షత్రమాసయోర్భవే

పుష్యఃం—(పు) ౧ కలియుగే = కలియు
గము, ౨ నక్షత్ర = పుష్యమానక్ష
త్రము, 3 మాసయోర్భవే = పుష్య
మాసము.

పూజ్యః శ్వశురవంద్యయోశ్చ.

పూజ్యఃం—(పు) ౧ శ్వశుర = మామ,
౨ వంద్యయోశ్చ = నమస్కరింపఁదగిన
వాఁడు.

పేయం పాతవ్యపయసోశ్చ పే
యాశ్రాణాచ్ఛమండయోశ్చ,

పేయంం—(న) ౧ పాతవ్య = పానము
చేయఁదగినది, ౨ పయసోశ్చ=నీరు, (స్త్రీ)
3 శ్రాణా = కాపుడుగంజి, ౪ అచ్ఛ
మండయోశ్చ=స్వచ్ఛమైనతేట.

వంధ్యస్త్వఫలవృక్షేఽపి స్త్రీ
యాం స్యాదప్రజస్త్రియామ్. 3ఛ

వంధ్యఃం—(పు) ౧ అఫలవృక్షేఽపి = ఫల
ములు లేనివృక్షము, (స్త్రీ) ౨ అప్రజ
స్త్రియాంశ్చ=గొడ్రాలు.

వర్యా పతింవరాయాం స్త్రీ వరేణ్యే త్రిషు నా స్మరే,

వర్యా—(సీ) ౧ పతింవరాయాం=స్వయముగాభర్తనుకోరునది, (త్రి) ౨ వరేణ్యే=శ్రేష్ఠమయినది, (పు) 3 స్మరే=మన్మథుఁడు.

బల్యం ప్రధానధాతౌ స్యాత్త్రిబం బలకరే త్రిషు.

బల్యం—(న)౧ ప్రధానధాతౌ=రేతస్సు, (త్రి) ౨ బలకరే = బలమునుజేయునది.

వీర్యం శుక్రే ప్రభావే చ తేజస్సామర్థ్యయోరపి,

వీర్యం—(న) ౧ శుక్రే = రేతస్సు; ౨ ప్రభావే = ప్రభావము, 3 తేజసి = కాంతి, ౪ సామర్థ్యయోఃబలము.

భయం ప్రతిభయే భూరే ప్రసూనే కుబ్జకస్య చ. ౪౦

భయం—(న) ౧ ప్రతిభయే=భయానకరసము, ౨ భూరే = వెఱపు, 3 కుబ్జకస్యప్రసూనే=గొజ్జఁగిపుష్పము.

భవ్యం శుభే చ సత్యే చ యోగ్యే భావిని చ త్రిషు, కర్మరంగతరౌ పుంసి స్త్రియాం కరికణోమయోః౪౧ క్లీబ మస్థిని

భవ్యం—(త్రి) ౧ శుభే = శుభము, ౨ సత్యే=సత్యము, 3 యోగ్యే=యోగ్యమయినది, ౪ భావిని = రాఁబోవునది, (పు) ౫ కర్మరంగతరౌ = కామారవృక్షము, (సీ) ౬ కరికణా=గజపిప్పలిచెట్టు, ౭ ఉమయోఃపార్వతీదేవి, (న) ౮ అస్థిని=ఎముక.

భాగ్యం తు స్యాచ్ఛుభాశుభకర్మణోః,

భాగ్యం—(న) ౧ శుభ=సుకృతము, ౨ అశుభకర్మణోఃఅదృష్టము, (స్రా—క్తన శుభాశుభకర్మలు.)

భృత్యో దాసే భృతౌ భృత్యా

భృత్యఃకూలి.

మయుర్నా కిన్నరే మృగే.

మయుఃకిన్నరే = కిన్నరుఁడు, ౨ మృగే=మృగవిశేషము.

మయశ్శిల్పిని దైత్యానాం కరభేశ్వేతరేఽపి చ,

మయఃదైత్యానాంశిల్పి = మయుఁడనురాక్షసశిల్పి, ౨ కరభే = ఒంటె, 3 అశ్వేతరే=కంచరగాడిద.

మధ్యం వలగ్నే న స్త్రీ స్యా న్న్యాయ్యేఽంతరే ఒధమే ఒపి చ. ౪౩

మధ్యం—(ప్న) ౧ వలగ్నే=నడుము, ౨ న్యాయ్యే=న్యాయము, 3 అంతరే=మధ్యభాగము, ౪ అధమే=నీచమయినది.

మత్స్యోన్య మీనేఒపి పుంభూమ్ని దేశే

మత్స్యః—(పు) ౧ మీనే=చేప, (ని. బ.) ౨ దేశే=మత్స్య దేశవిశేషము.

మన్యుః పుమాన్క్రోధి, నైవే న్యే శోకే చ యజ్ఞే చ

మన్యుః—(పు) ౧ క్రుధి = క్రోధము, ౨ నైవే న్యే=దీనము, 3 శోకే = దుఃఖము, ౪ యజ్ఞే=యజ్ఞము.

మాల్యం కుసుమతత్స్రజోః.

మాల్యం—(న) ౧ కుసుమ = పుష్పము, ౨ తత్స్రజోః=పుష్పమాలిక.

మాయా స్యాచ్ఛాంబరీబుద్ధ్యోర్మాయాః పీతాంబరే ఒసురే,

మాయా—(స్త్రీ) ౧ శాంబరీ = ఇంద్రజాలము, ౨ బుద్ధ్యోర్మాయాః = బుద్ధి, (పు) 3 పీతాంబరే=విష్ణుమూర్తి, ౪ అసురే=రాక్షసుడు.

మూల్యం స్యాద్వేతనేప్రశ్నే

మూల్యం—(న) ౧ వేతనే = జీతము, ౨ ప్రశ్నే=అడుగుట.

మృత్యుర్నా మరణే యమే.

మృత్యుః—(పు) ౧ మరణే = చావు, ౨ యమే=యముడు.

మేధ్యం త్రిషు శుచౌ రక్త వచారోచనయోఃస్త్రియాం,

మేధ్యం—(త్రి) ౧ శుచౌ = పవిత్రము, (స్త్రీ) ౨ రక్తవచా=ఎఱ్ఱవస, 3 రోచనయోఃగోరోచనము.

యయుః పుమానశ్వమేధ తురగే చ తురంగమే. ౪౬

యయుః—(పు) ౧ అశ్వమేధతురగే=అశ్వమేధయాగసంబంధమైనగుఱ్ఱము, ౨ తురంగమే=గుఱ్ఱము.

యాప్యస్తు యాపనీయే స్యా న్నిందితేఽప్యభిధేయవత్,
యామ్యావాచ్యాం భరణ్యాం చ పుంస్యగస్త్యే చ చంచనే. ౪౭

యాప్యః—(త్రి) ౧ యాపనీయే=గడుపదగినది, ౨ నిందితే=నీచమైనది.

యామ్యా—(స్త్రీ) ౧ అవాచ్యాం=దక్షిణదిక్కు, ౨ భరణ్యాం = భరణినక్షత్రము, (పు) 3 అగస్త్యే = అగస్త్యముని, ౪ చంచనే=మంచిగందపుజెట్టు.

యోగ్యః ప్రవీణయోగార్హో పాయిశక్తేషు వాచ్యవత్, క్లీబమృద్ధ్యాషధేపుష్యే నాస్యభ్యాసార్క-యోషితోః.

యోగ్యః—(త్రి) ౧ ప్రవీణ=నేర్పుగలది, ౨ యోగార్హ=కూర్చుటకుఁదగినది, 3 ఉపాయి=ఉపాయముగలది, ర శక్తేషు=సామర్థ్యముకలది, (న) ౫ ఋద్ధ్యాషధే=ఋద్ధియనునోషధి,(పు)౬పుష్యే=పుష్యమీనఋక్షము, (సీ) ౭ అభ్యాస=అలవాటు, ౮ అర్క-యోషితోః=సూర్యనిభార్య.

రమ్యా రాత్రౌ చంపకే నా మనోజ్ఞే త్వభిధేయవత్, నపుంసకం పటోలస్య మూలే సూరిభిరిష్యతే. ర-

రమ్యా—(సీ) ౧ రాత్రౌ = రాత్రి, (పు) ౨ చంపకే = సంపంగిచెట్టు, (త్రి) 3 మనోజ్ఞే=సుందరమైనది, (న). ర పటోలస్యమూలే=పొట్లవేరు.

రథ్యా రథ్యాఘవిశిఘవర్తనీషు చ యోషితి, రథవోఢరి పుంలింగో

రథ్యా—(సీ) ౧ రథ్యాఘు = రథసమూహము, ౨ విశిఘూ = రాజమార్గము, 3 వర్తనీషు=దారి, (పు) ర రథవోఢరి=రథమునువహించునది.

రూప్యస్స్యాత్సుందరేత్రిషు. ౫౦. ఆహతస్వర్ణరజతే రజతే చ నపుంసకం,

రూప్యః—(త్రి) ౧ సుందరే = సుందరమైనది, (న). ౨ ఆహతస్వర్ణరజతే = వెండిబంగారునాణెములు, 3 రజతే =వెండి.

లయో వినాశే సంశ్లేషే సామ్యే తౌర్యత్రికస్య చ.౫౧

లయః—(పు) ౧ వినాశే = నశించుట, ౨ సంశ్లేషే = ఆలింగనము,తౌర్యత్రికస్య సామ్యే=నృత్తగీతవాద్యములయొక్క-సమత్వము.

లక్ష్యం స్యాదపదేశేఽపి శరవ్యేఽపి నపుంసకం,
లభ్యం యుక్తే చ లబ్ధవ్యే

లక్ష్యం—(న) ౧ అపదేశే=వ్యాజము, ౨ శరవ్యే=గుఱి.

లభ్యం—(న) ౧ యుక్తే=న్యాయముతోఁ గూడినది, ౨ లబ్ధవ్యే=పొందఁదగినది.

లాస్యం తౌర్యత్రికే మతమ్. ౫౨. నృత్యే చ

లాస్యం—(న) ౧ తౌర్యత్రికే=నృత్తగీతవాద్యములు, ౨ నృత్యే=నాట్యము.

ప్రజ్యా ప్రస్థానే వర్గే పర్యటనేఽపి చ,

ప్రజ్యా—(సీ) ౧ ప్రస్థానే=బయలుదేరుట, ౨ వర్గే=సమూహము, 3 పర్యటనే=తిరుగుట.

వన్యం త్రిషు వనోద్భూతే స్త్రీ వనాం బుసమూహయోః, ౫3

వన్యం—(త్రి) ౧ వనోద్భూతే = వనమందుఁబుట్టినది, (సీ) ౨ వన=వనముల గుంపు, 3 అంబుసమూహయోఃఉదకసమూహము.

వాచ్యం తు కుత్సితే హీనే వచనార్హే చ వాచ్యవత్,

వాచ్యం—(త్రి) ౧ కుత్సితే=నిందింపఁదగినది, ౨ హీనే=తక్కువ, 3 వచనార్హే=చెప్పఁదగినది.

వింధ్యా స్త్రియాం లవల్యాం స్యాత్పుంసి వ్యాధాద్రిభేదయోః. ౫౪

వింధ్యా—(సీ) ౧ లవల్యాం = లవలీలత (పు)౨వ్యాధ=బోయవాఁడు, 3 అద్రిభేదయోఃవింధ్యపర్వతము.

వీక్ష్యం తు విస్మయే దృశ్యే పుంసి లాసకవాజినోః,

వీక్ష్యం—(న) ౧ విస్మయే = ఆశ్చర్యము, ౨ దృశ్యే=చూడఁదగినది, (పు)లాసక =నాట్యముచేయువాఁడు, ౪ వాజినోఃగుఱ్ఱము.

వేశ్యం వేశ్యాగృహే క్లీబం గణికాయాం తు యోషితి.

వేశ్యం—(న) ౧ వేశ్యాగృహే = భోగముదానియిల్లు, (సీ). ౨ గణికాయాం=భోగముది.

శల్యం తు న స్త్రియాం శంకౌ క్లీబం త్వేడేషుతోమరే, మదనద్రుశ్వావిధోర్నా

శల్యం—(న) ౧ శంకౌ=మేకు, (న). ౨ త్వేడ=విషము, 3 ఇషు=బాణము, ౪ తోమరే = చిల్లకోల, ౫ మదనద్రు=మంగచెట్టు, ౬ శ్వావిధోఃఏదుపంది.

శయశ్శయ్యాహిపాణిషు.౫౬

శయఃం—(పు) ౧ శయ్యా = పాన్పు, ౨ అహి = సర్పము, 3 పాణిషు = హస్తము.

శయ్యా స్యాచ్ఛయనీయే చ గుంఫనేఽపి చ యోషితి,

శయ్యా—(సీ) ౧ శయనీయే=పాన్పు, ౨ గుంఫనే=కూరుపు.

శూన్యం స్యాన్నిర్జనే వాచ్యలింగం మల్యాం తు యోషితి. ౫౭

శూన్యం—(త్రి) ౧ నిర్జనే=పాడుపడినది, ౨ మల్యాం=మల్లెచెట్టు.

శౌర్యమారభటీశక్త్యోః

శౌర్యం—(న) ౧ ఆరభటీ=ప్రౌఢిమము, ౨ శక్త్యోః=సామర్థ్యము.

సహ్యశ్శైలాంతరే పుమాన్, సోఢవ్యే వాచ్యలింగస్స్యాదారోగ్యే తు నపుంసకం.

సహ్యః—(పు) ౧ శైలాంతరే=సహ్యపర్వతము, (త్రి) ౨ సోఢవ్యే=సహింపఁదగినది, (న). 3 ఆరోగ్యే = ఆరోగ్యము.

సంఖ్యం సమితి సంఖ్యా స్యాచ్చైకాద్యాద్యవిచారయోః,

సంఖ్యం—(న) ౧ సమితి=యుద్ధము, (స్త్రీ) ఏకాద్యాద్యవి=ఒకటి రెండు మొదలుగాగలసంఖ్య, 3 విచారయోః=విచారణ.

సంఖ్యా పితృప్రసూనద్యంతరయోర్యుగసంధిషు. ౫౯

సంఖ్యా—(స్త్రీ) ౧ పితృప్రసూ=సంఖ్యాకాలము, ౨ నద్యంతరయోః=నదీవిశేషము, 3 యుగసంధిషు = యుగసంధి.

సత్యం కృతే చ శపథే తథ్యే త్రిషు తు తద్వతి,

సత్యం—(న) ౧ కృతే=కృతయుగము, ౨ శపథే=ఒట్టు, 3 తథ్యే=నిజము, (త్రి) ౪ తద్వతి=నిజమైనది.

సవ్యం వామే ప్రతీపే చ

సవ్యం—(న) ౧ వామే=ఎడమభాగము, ౨ ప్రతీపే=ప్రతికూలము.

స్మయో నాద్భుతగర్వయోః.

స్మయః—(పు) ౧ అద్భుత=ఆశ్చర్యము, ౨ గర్వయోః=గర్వము.

సాయః కాండే దినాంతే చ

సాయః—(పు) ౧ కాండే=బాణము, ౨ దినాంతే=సాయంకాలము.

సాధ్యో యోగాంతశరేరే, గణదేవవిశేషే చ సాధనీయే తు వాచ్యవత్. ౬౧

సాధ్యః—(పు) ౧ యోగాన్తరే=సాధ్యయోగము, ౨ శరే = బాణము, 3 గణదేవవిశేషే=సాధ్యమనుగణదేవత, (త్రి) ౪ సాధనీయే = సాధింపఁదగినది.

సూర్యోఽర్క-పర్ణే తపనే స్త్రీ తద్భార్యౌషధీభిదోః

సూర్యః—(పు) ౧ అర్క-పర్ణే=జిల్లేడు, ౨ తపనే=సూర్యుఁడు, (సీ) 3 తద్భార్యా =సూర్యునిభార్య, ౪ ఓషధీభిదోః=పెద్ద పాపరిచెట్టు.

స్థైయో వివాదపతుస్య నిర్ణేతరి పురోహితే. ౬౭

స్థైయః—(పు) ౧ వివాదపతుస్యనిర్ణేతరి = వివాదమునునిర్ణయించువాఁడు, (తీర్చరి) ౨ పురోహితే=పురోహితుఁడు.

సేవ్యం క్లీబముశీరే స్యాత్తైసైవార్హే పునరన్యవత్,
సైన్యం క్లీబం బలే సేనాసమవేతే తు వాచ్యవత్. ౬౩

సేవ్యం—(న) ౧ ఉశీరే=వట్టివేరు, (త్రి) ౨ సేవార్హే=సేవింపఁదగినది.
సైన్యం—(న) ౧ బలే=సైన్యము, (త్రి) ౨ సేనాసమవేతే=సేనయందుండునది.

సౌమ్యో బుధే నాత్రిష్వనుగ్రే మనోజ్ఞే సోమదైవతే,

సౌమ్యః—(పు) ౧ బుధే=బుధుఁడు, (త్రి) ౨ అనుగ్రే=తిన్ననివాఁడు, 3 మనోజ్ఞే = సుందరమైనది, ౪ సోమదైవతే = చంద్రదేవతాకమైనది.

హార్యో విభీతకతరౌ హర్తర్యే పునరన్యవత్. ౬౪

హార్యః—(పు) ౧ విభీతకతరౌ=తాండ్ర చెట్టు, (త్రి) ౨ హర్తర్యే = హరింపఁదగినది.

హృద్యం జవనేఽథ త్రిషు హృజ్జహృద్ధిత హృత్ప్రియే,
వశకృద్వేదమంత్రే నా వృద్ధినామౌషధే స్త్రియాం. ౬౫

హృద్యం—(న) ౧ జవనే=వేగము, (త్రి) ౨హృజ్జ=హృదయమునఁబుట్టినది, 3 హృద్ధిత=హృదయమునకుహితమైనది, ౪ హృత్ప్రియే=హృదయమున కింపైనది, (పు) ౫ వశకృద్వేదమంత్రే = వశీకరణవేదమంత్రము, (సీ) ౬ వృద్ధినామౌషధే=బుద్ధియనుఓషధి.

◆ య త్రికం. ◆

ముఁడఱుమలుగల యకారాంత శబ్దములు.

అనయస్తువిపద్దైవాశుభయోర్వ్యసనేషు చ,

అనయః—(పు) ౧విపత్=ఆపద, ౨ దైవ= అదృష్టము, 3 అశుభయోః = అము

గళము, ౪ వ్యసనేషు = సప్తవ్యసనములు.

అత్యయోఽతిక్రమే దండే వినాశే దోషకృచ్ఛ్రయోః.

అత్యయః—(పు) ౧ అతిక్రమే=మీఱుట, ౨ దండే=శిక్ష, ౩ వినాశే=చావు, ౪ దోష=పాపము, ౫ కృచ్ఛ్రయోః = కష్టము.

అశ్వీయమశ్వసంఘాతే క్లీబ మశ్వహితేఽన్యవత్,

అశ్వీయం—(న) ౧ అశ్వసంఘాతే=గుఱ్ఱములగుంపు, (త్రి) ౨ అశ్వహితే = గుఱ్ఱములకుహితమైనది.

అధృష్యా తటినీభేదే ప్రగల్భే వాచ్యలింగకః. ౬౭

అధృష్యా—(స్త్రీ) ౧ తటినీభేదే=నదీవిశేషము, (త్రి) ౨ ప్రగల్భే=తిరస్కరింపశక్యముకానివాఁడు.

అవధ్యమవథార్హే స్యాదనర్థక వచస్యపి,

అవధ్యం—(త్రి) ౧ అవథార్హే = చంపఁదగనిది, ౨ అనర్థకవచసి=అర్థములేనిమాట.

అవ్యయోఽస్త్రీ శబ్దభేదే నా విష్ణౌ నిర్వ్యయే త్రిషు.

అవ్యయః—(పు) ౧ శబ్దభేదే = అవ్యయము, (పు) ౨ విష్ణౌ=విష్ణుమూర్తి, (త్రి) ౩ నిర్వ్యయే=నాశములేనిది.

అహల్యా త్వప్సరోభేదే భార్యాయాం గౌతమస్య చ,

అహల్యా—(స్త్రీ) ౧ అప్సరోభేదే=అహల్యయనునచ్చర, ౨ గౌతమస్యభార్యాయాం=అహల్యాదేవి.

అహార్యః పర్వతే నా స్యాదహర్తవ్యే తు వాచ్యవత్.

అహార్యః—(పు) ౧ పర్వతే = పర్వతము, (త్రి) ౨ అహర్తవ్యే=హరింపఁదగనిది.

అభిఖ్యా త్వభిధానే స్యాచ్ఛోభాయాంచ యశస్యపి,

అభిఖ్యా—(స్త్రీ) ౧ అభిధానే = పేరు, ౨ శోభాయాం=కాంతి, ౩ యశసి=కీర్తి.

అభయా స్త్రీ హరీతక్యాము శీరే చ నపుంసకమ్. ౭౦.

అభయా—(స్త్రీ) ౧ హరీతక్యాం = కరకచెట్టు, (న) ౨ ఉశీరే=వట్టివేరు, (త్రి) ౩ నిర్భయే=భయములేనిది.

నిర్భయే వాచ్యలింగస్యా దపత్యం పుత్రయోర్మతం,

అపత్యం—(న) ౧ పుత్రయోః=కొడుకుకూఁతురు.

అగస్త్యఃకుంభయోనౌ స్యా
ద్వంగసేనతరావపి. ౭౧

ఆశయస్స్యాదభిప్రాయే పన
సాధారయోరపి,

స్యాదాతిథ్యమతిథ్యర్థే త్రిలిం
గమతిథా పుమాఁ. ౭౨
ఆత్రేయీ పుష్యవత్యాం
స్యాన్నదీభేదే చ నా ము
నౌ,

ఆదిత్యో భాస్కరే దేవే౭

స్యామ్నాయో నిగమేఽపి
చ. ౭౩. ఉపదేశే౭

పీంద్రియం తు హృషీకే
రేతసి స్మృతం,
ఉదయస్తు పుమాన్పూర్వ
పర్వతే చ సమున్నతా. ౭౪
ఉపాయస్సామభేదాదౌ త
ద్ధ్యోపగతా పుమాఁ

ఊర్ణాయుర్నా ఋణభంగే
మేషకంబలమేషయోఃా.

ఔచిత్యముచితత్వే స్యాత్స
త్యేఽపి చ నపుంసకమ్,
కషాయో రసభేదే చ నిర్యా
సే చ విలేపనే. ౭౫. అంగ

అగస్త్యః—(పు) ౧ కుంభయోనౌ = అగస్త్యమహర్షి, ౨ వంగసేనతరౌ. అగిసిచెట్టు.

ఆశయః—(పు) ౧ అభిప్రాయే = అభిప్రాయము, ౨ పనస = పనసచెట్టు, ౩ ఆధారయోఃా = ఆశ్రయము.

ఆతిథ్యం—(క్లీ) ౧ ఆతిథ్యర్థే = అతిథికొఱకైనది, (పు) ౨ అతిథౌ=అతిథి.

ఆత్రేయీ—(స్త్రీ) ౧ పుష్పవత్యాం=గర్భస్రవలయినస్త్రీ, ౨ నదీభేదే = నదీవిశేషము, (పు) ౩ మునౌ = ఆత్రేయముని.

ఆదిత్యః—(పు) ౧ భాస్కరే=సూర్యుడు, ౨ దేవే= దేవత.

ఆమ్నాయః—(పు) ౧ నిగమే=వేదము, ౨ ఉపదేశే=ఉపదేశము.

ఇంద్రియం—(న) ౧ హృషీకే=చక్షురాదీంద్రియములు, ౨ రేతసి=రేతస్సు.

ఉదయః—(పు) ౧ పూర్వపర్వతే = ఉదయాద్రి, ౨ సమున్నతౌ=బొన్నత్యము.

ఉపాయః—(పు) ౧ సామభేదాదౌ = చతురుపాయము, ౨ ఉపాగతౌ = పొందఁబడినది.

ఊర్ణాయుః—(పు) ౧ ఋణభంగే = గంధర్వవిశేషము, ౨ మేషకంబల=గొఱ్ఱెబొచ్చుకంబలి, ౩ మేషయోఃా=గొఱ్ఱె.

ఔచిత్యం—(న) ౧ ఉచితత్వే=తగియుండుట, ౨ సత్యే=సత్యము.

కషాయః—(పు) ౧ రసభేదే = ఒగరు, ౨ నిర్యాసే=బంక, ౩ విలేపనే = చంద

రాగే చ నస్త్రీ స్యాత్సు రభౌ లోహితే త్రిషు,

నాదులు, (ప్ర) ౪ అంగరాగే = మైపూత, (త్రి) ౫ సురభౌ = పరిమళించునది, ౬ లోహితే=ఎఱ్ఱనిది.

కాలేయో దైత్యభేదే స్యాత్కాలఖండే నపుంసకమ్.

కాలేయః—(పు) ౧ దైత్యభేదే = కాలేయుఁడనురాక్షసుఁడు, (న) ౨ కాలఖండే = కడుపులోనీరుతిత్తి క్రింద నుండు మాంసవిశేషము. (కారిజము)

ఔపణ్యస్తు పుమాన్దేహే సురభౌ వాచ్యలింగకః,

ఔపణ్యః—(పు) ౧ దేహే = శరీరము, (త్రి) ౨ సురభౌ=పరిమళించునది.

కులాయస్తు పుమాన్ స్థానమాత్రే స్యాత్పక్షివాసకే.

కులాయః—(పు) ౧ స్థానమాత్రే=ప్రదేశము, ౨ పక్షివాసకే=గూడు.

క్షౌత్రియం క్షౌత్రజతృణ పరదేహచికిత్సయోః, పరదార రతాసాధ్యరోగయోశ్చ క్షౌత్రియః పుమాన్. ౨౯

క్షౌత్రియం—(న) ౧ క్షౌత్రజతృణ = తృణము, ౨ పరదేహచికిత్సయోః = మఱొకజన్మమున చికిత్సచేయఁదగినది, (పు) 3 పరదారరత=పరభార్యాసక్తికలవాఁడు, ౪ అసాధ్యరోగయోః = అసాధ్యరోగము.

క్షౌకృత్యమనుతాపే స్యాదయుక్తకరణేఽపి చ,

క్షౌకృత్యం—(న) ౧ అనుతాపే = పశ్చాత్తాపము, ౨ అయుక్తకరణే=అకృత్యమొనరించుట.

గాంగేయస్స్యాత్పుమాన్భీష్మే క్లీబం స్వర్ణకశేరుణోః. ౮౦

గాంగేయః—(పు) ౧ భీష్మే = భీష్ముఁడు, (న) ౨ స్వర్ణ = బంగారము, 3 కశేరుణోః=వెన్నెముక.

చక్షుష్యః కేతకే పుండరీక సంజ్ఞికపాదపే, కుళుత్థికాసుభగయోః స్త్రియామక్షిహితేఽన్యవత్. ౮౧

చక్షుష్యః—(పు) ౧ కేతకే=మొగలిచెట్టు, ౨ పుండరీకసంజ్ఞికపాదపే=బమనము, లేక తీయమామిడి, (సీ) 3 కుళుత్థికా=కనుపాలవిత్తులు, ౪ సుభగయోః = సౌందర్యవతి, ౫ అక్షిహితే=నేత్రహితమైనది.

చాంపేయశ్చంపకే స్వర్ణే కిం జల్కే నాగకేసరే,

చాంపేయః—(పు) ౧ చంపకే = సంపగి చెట్టు, ౨ స్వర్ణే = బంగారము, 3 కిం జల్కే—కింజల్కము, ౪ నాగకేసరే = నాగకేసరపుష్పము.

జఘన్యం మేహనే క్లీబం చరమే గర్హితేఽన్యవత్.

జఘన్యం—(న) ౧ మేహనే = శిశ్నము, (త్రి) ౨ చరమే=చివరది, 3 గర్హితే=నింద్యమైనది

జటాయుః పుంసి సంపాతేః కనీయసి చ గుగ్గులౌ,
జరాయురపి తత్పక్షిరాజే గర్భాశయే పుమాన్. ౮3

జటాయుః—(పు) ౧ సంపాతేఃకనీయసి = జటాయువు, ౨గుగ్గులౌ=గుగ్గిలపుజెట్టు
జరాయుః—(పు) ౧ పక్షిరాజే = జటాయువు, ౨ గర్భాశయే=మావి.

తపస్యా వ్రతచర్యాయాం తపస్యః ఫాల్గునే పుమాన్,

తపస్యా—(స్త్రీ) ౧ వ్రతచర్యాయాం = వ్రతమునాచరించుట,(పు) ౨ ఫాల్గునే =ఫాల్గునమాసము.

ద్వితీయా తిథిభిత్పత్న్యోః పూరణే తూభయోస్త్రిషు.

ద్వితీయా—(స్త్రీ) ౧ తిథిభిద్=విదియ, ౨ పత్న్యోః=భార్య, (త్రి) 3 ఉభయోః పూరణే= రెండవది.

దేవయుర్వాచ్యలింగస్తు ధార్మికే లోకయాత్రికే,
నాదేయీ నాగరంగే స్యాత్ జయాయా మంబువేతసే. ౮౫. భూమిజంబ్వాం జపాయాం చ వ్యంగుష్యేఽపి చ యోషితి,

దేవయుః—(త్రి) ౧ ధార్మికే = ధర్మాత్ముడు,౨ లోకయాత్రికే=దేశద్రిమ్మరి.
నాదేయీ—(స్త్రీ) ౧ నాగరంగే=నారింజ చెట్టు, ౨ జయాయాం=తక్కిలిచెట్టు, 3 అంబువేతసే = నీరుప్రబ్బచెట్టు, ౪ భూమిజంబ్వాం=నేలనేరేడుచెట్టు' ౫ జపాయాం = దాసానిచెట్టు, ౬ వ్యంగుష్యే=అంగుష్ఠములేనివాఁడు.

నికాయస్తు పుమాన్ లక్ష్యే సధర్మ్మప్రాణిసంహతౌ. ౮౬. సముచ్చయే సంహతానాం నిలయే పరమాత్మని,

నికాయః—(పు) ౧ లక్ష్యే = గుఱి, ౨ సధర్మ్మప్రాణిసంహతౌ = సమానజంతుసముదాయము, 3 సంహతానాం సముచ్చయే=గుంపు, ౪ నిలయే=గృహము, ౫ పరమాత్మని=పరమాత్మ.

నేపథ్యం స్యాదలంకారే రంగజాయాం నపుంసకం.

ప్రణయః ప్రశ్రయే ప్రేమ్ణి యాచ్ఞావిశ్రంభయోరపి, నిర్వాణేఽప్య

థ పర్యాయఃప్రకారేఽవసరే క్రమే. ౮౮

ప్రలయో మృత్యుకల్పాంత మూర్ఛాపాయేషు పుంస్యయం,

ప్రత్యయః ప్రథితత్వే చ మత్వాదిజ్ఞానయోరపి. ౮౯. ఆచారే శపథే రంధ్రవిశ్వాసాధీనహేతుషు,

పర్జన్యో మేఘుశబ్దేఽపి ధ్వనదంబుదశక్రయోః. ౯౦

ప్రసవ్యం వాచ్యలింగం స్యాత్ప్రతికూలానుకూలయోః,

ప్రకీర్యః పూతికరజే వినికీర్యే తు వాచ్యవత్. ౯౧

నేపథ్యం—(న) ౧ అలంకారే=అలంకారము, ౨ రంగజాయాం = నాట్యస్థానము.

ప్రణయః—(పు) ౧ ప్రశ్రయే=వినయము, ౨ ప్రేమ్ణి = అనురాగము, 3 యాచ్ఞా=ప్రార్థన, ౪ విశ్రంభయోఃనమ్మకము, ౫ నిర్వాణే=సుఖము.

పర్యాయఃప్రకారేఽవసరే క్రమే. ౮౮

ప్రలయః—(పు) ౧ మృత్యు=మరణము, ౨ కల్పాంత = కల్పముయొక్క చివర, 3 మూర్ఛ=మూర్ఛనొందుట, ౪ అపాయేషు=ఆపద.

ప్రత్యయః—(పు) ౧ ప్రథితత్వే=ప్రసిద్ధి, ౨ మత్వాది=మతుబాదిప్రత్యయము, 3 జ్ఞానయోఃతెలివి, ౪ ఆచారే = ఆచారము, ౫ శపథే=ఒట్టు, ౬ రంధ్రే =రంధ్రము, ౭ విశ్వాస=నమ్మకము, ౮ అధీన=స్వాధీనము, ౯ హేతుషు=కారణము.

పర్జన్యః—(పు) ౧ మేఘుశబ్దే = ఉఱుము, ౨ ధ్వనదంబుద = ఉఱుముచున్న మేఘము, 3 శక్రయోః = దేవేంద్రుడు.

ప్రసవ్యం—(త్రి) ౧ప్రతికూల=ప్రతికూలము, అనుకూలయోఃఅనుకూలము.

ప్రకీర్యః—(పు)౧పూతికరజే=నెమిలడుగు చెట్టు, (త్రి) ౨ వినికీర్యే = చల్లఁబడినది,

ప్రణాయ్యో ఒసమ్మతే ఒపి స్యాదభిలాషవివర్జితే,

ప్రణాయ్యః—(త్రి) ౧ అసమ్మతే=ఇష్టము లేనిది, ౨ అభిలాషవర్జితే = కోరిక లేనిది.

పయస్యం తు పయోజాతహితయోర్వాచ్యలింగకం.౯౭ దుగ్ధికాక్షీరకాకోల్యోఃస్వర్ణక్షీర్యామపి స్త్రియాం,

పయస్యం—(త్రి) ౧ పయోజాత=పాలయందుఁబుట్టినది, ౨ హితయోః = పాలకుహితమైనది, (స్త్రీ) 3 దుగ్ధికా = పిన్నపాలచెట్టు, ౪ క్షీరకాకోల్యోః = పాలచెట్టు, ౫ స్వర్ణక్షీర్యాం= రెడ్డివారినానఁబ్రాలుచెట్టు.

